Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
17-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 35

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## 21 వరకు అసెంబ్లీ సమావేశాలు

బిఎసిలో స్పీకర్ నిర్ణయం

వాకౌట్ చేసిన బిఆర్ఎస్, ఎంఐఎం

బిస్కట్ అండ్ చాయ్‌గా సమావేశం అంటూ హరీష్ విమర్శలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 21 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. అయితే బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశారు. సభా పని దినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు టీ షర్ట్స్‌పై బీఏసీలో వాడి వేడి చర్చ జరిగింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీ షర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీష్ రావు ప్రశ్నించారు.

2లో

# బీఏసీ లేకుండానే 2 బిల్లులు


### ఎన్ని రోజులు సభ నడుపుతారో స్పష్టతలేదు

### సభ కనీసం 15 రోజులు నడపాలి

### అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై హరీశ్‌రావు మండిపాటు

- శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాలు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డుల ప్రదర్శన
- సభా మర్యాదలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు
- ఆవేదన వ్యక్తం చేసిన శాసనసభ స్పీకర్
- సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదు
- బీఆర్ఎస్? తీరును ఖండించిన మంత్రులు
- ఎలాంటి నిర్ణయాలు లేకుండానే ముగిసిన బీఏసీ సమావేశం
- 21వరకు అసెంబ్లీ సమావేశాలు
- బిఎసిలో శాసనసభ స్పీకర్ నిర్ణయం
- బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్

2లో



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హరీశ్ రావు ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. బీఏసీ లేకుండానే 2 బిల్లులు ప్రవేశపెట్టి, చర్చ పెట్టడం సంప్రదాయ విరుద్ధమని, కనీసం బీఏసీ మీటింగ్?లో ఎన్ని రోజులు సభ నడుపుతారో కూడా స్పష్టంగా చెప్పడం లేదన్నారు. సభ కనీసం 15 రోజులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాత్రం 3, 4 రోజులు సభ నడుపుతామని చెబుతోందని ఇలా అయితే ప్రజా సమస్యలపై చర్చ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై కూడా హరీశ్ రావు మండి పడ్డారు.



## నేడు ఎయిమ్స్ స్నాతకోత్సవం

ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ముర్ము

**విజయవాడ (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం రాష్ట్రానికి రానున్న రాష్ట్రపతి అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరతారు.

మిగతా 2లో

## బిఆర్ఎస్ ఖేల్ ఖతం అని తెలుసు

అందుకే కెసిఆర్ సభకు రావడం లేదు

మంత్రి కోమటిరెడ్డి సెటైర్లు



## లగచర్ల రచ్చ!

### శాసనసభలో చర్చకు బీఆర్ఎస్ పట్టు

శాసనసభలో చర్చకు బీఆర్ఎస్ పట్టు..

టూరిజం పాలసీపై లఘు చర్చను అడ్డుకున్న ప్రధాన ప్రతిపక్షం



2లో



## ఏడాదిలో మావోయిస్టులను ఏరివేస్తాం

వారి వల్లే గ్రామాలు అభివృద్ధి చెందలేదు.. ఇప్పటికైనా లొంగిపోవాలి

గ్రామాల్లో ఏడాదిలోపు వసతులు కల్పిస్తాం.. ప్రతి పేద కుటుంబానికి ఇల్లు

మావోయిస్టు నేత హిడ్మా ఇలాకాలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

ఛత్తీస్‌గఢ్‌లోని గుండం గ్రామంలో బడి ప్రారంభం.. గ్రామస్థులతో మాటామంతీ

షా రాకతో భద్రతా బలగాలతో నిండిపోయిన దండకారణ్యం

## నేడే జమిలి బిల్లు

కీలక బిల్లు నేపథ్యంలో బీజేపీ ఎంపీలకు విప్

పార్లమెంటులో ప్రవేశపెట్టి.. వెంటనే జేపీసీకి..

2029లో లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు

2034నాటికి జమిలి పరిధిలోకి స్థానిక సంస్థలు

2027లో పునర్విభజన, మహిళా రిజర్వేషన్ పూర్తి

ఏదైనా రాష్ట్రంలో జమిలి సాధ్యం కాకపోతే..?

రాష్ట్రపతి ఉత్తర్వులతో ఆ అసెంబ్లీకి తర్వాత ఎన్నికలు

ఈ మేరకు నిర్వహణకు వీలుండేలా బిల్లులో నిబంధన

న్యూఢిల్లీ: జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా కేంద్రం రాజ్యాంగ సవరణ బిల్లును మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. వెంటనే ఈ బిల్లును జేపీసీకి నివేదించాలని కేంద్రం నిర్ణయించింది.

2లో

## పోలవరం ఎపికి గేమ్ ఛేంజర్

నదుల అనుసంధానంతో నీటి సమస్యకు చెక్

రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్ట్ సర్వనాశనం

పోలవరంపై అధికారులతో సమీక్ష..సందర్శన

పోలవరం, అమరావతి రెండు కళ్లు

సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**ఏలూరు, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత పోలవరం, అమరావతి రెండు కళ్లు అని.. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సీఎం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రివర్స్ టెండరింగ్ పేరుతో అప్పటి కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చి బయటకు పంపేశారని.. అప్పటి కాంట్రాక్టర్‌ను మార్చి రాటిఫికేషన్‌కు పంపించారు దుర్మార్గులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి అవినీతి, కుట్ర, అనుభవరాహిత్యం వలన అంతా నాశనం చేశారన్నారు. దీంతో ఐదేళ్ల పోలవరం వెనకబడిందన్నారు.

2లో

## కేటీఆర్‌పై 'ఫార్ములా' అస్త్రం!

### ఏసీబీ విచారణ ప్రారంభించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

- అర్వింద్‌కుమార్, ఇతర అధికారులపైనా ఏసీబీ విచారణకు నిర్ణయం
- ఈ అంశంలో తక్షణమే ఏసీబీకి లేఖ రాయాలని సీఎస్‌కు ఆదేశం
- దీంతో కేటీఆర్‌ను అరెస్టు చేయవచ్చంటూ తీవ్రస్థాయిలో ఊహాగానాలు
- చట్టం తన పని తాను చేసుకుపోతుందని మంత్రివర్గ భేటీ తర్వాత మంత్రుల వ్యాఖ్యలు
- 'విద్యుత్' కమిషన్ నివేదికకూ ఆమోదం.. నేడో రేపో అసెంబ్లీ ముందుకు..
- భూమిలేని రైతు కూలీలకు ఈ నెల 28 నుంచి రూ. 12 వేల సాయానికి ఓకే





## బిఆర్ఎస్ ఖేల్ ఖతం అని తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఐదుగురు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజూ సభకు వచ్చారని.. 38 మంది ఉన్న బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు రావడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి కంటే ఎక్కువ విలువ ప్రతిపక్ష నాయకుడికి ఉంటుందన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఖతం అవుతుంది అని కేసీఆర్ ముందే తెలుసుకొని సభకు రావడం లేదన్నారు. అసెంబ్లీ లాబీల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం కేసీఆర్‌కు లేదని.. అందుకే అసెంబ్లీ వస్తలేరు అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. కొడుకు , అల్లుడు , బిడ్డలను తాము పట్టించుకోమన్నారు. డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ సీట్లు, 7 ఎంపీ సీట్లు పెరుగుతాయన్నారు. జమిలి డ్రాఫ్ట్ రెడీ అయిందన్నారు. మా సీఎం , మంత్రులు పబ్లిక్‌కి అందుబాటులో ఉంటున్నాము ప్రతిపక్ష హోదా లేకున్నా ఖర్గే, అదిర్ రంజన్ చౌదరి పార్లమెంట్‌కి వెళ్లారన్నారు. బ్జడెట్ సమావేశాల వరకు కొత్త మంత్రివర్గం రెడీ అవుతుందని ఆయన వెల్లడించారు.కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణలో ఎవరికి పదవులు అనేది ఎవరు చెప్పలేరన్నారు. ఈ విషయం పార్టీ అధిష్ఠానం, సీఎందే తుది నిర్ణయమన్నారు. పాలమూరు నుంచి శ్రీహరికి కచ్చితంగా మంత్రి పదవి.. ఇది మాత్రం చెప్పగలనన్నారు. నల్గొండలో 2018లో భూపాల్ రెడ్డిని వికలాంగుడు అనే సానుభూతితో గెలిపించారంటూ మంత్రి విమర్శించారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ ఓడారు.. నేనెంత అంటూ వ్యాఖ్యానించారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ మీద చిత్త రంజన్ ఇంట్లో నుంచి గెలిచారన్నారు. తన మీద గెలిచేందుకు బూర నర్సయ్య రూ.80 కోట్లు ఖర్చు పెట్టారని.. అయినా తానే గెలిచానన్నారు. ప్రతిపక్ష ఎంపీగా ఎన్నో రోడ్ ప్రాజెక్టులు తీసుకొచ్చామన్నారు. గడ్కరీ నిన్న సీఎంకు చెబుతూ.. వెంకన్న నాకు చోటా బాయ్ అన్నారన్నారు.

## 21 వరకు అసెంబ్లీ సమావేశాలు

బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. గంట సేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్ల మాజీ మంత్రి తెలిపారు. 'మేము 15రోజులు సభ పెట్టాలని అడిగాము. సభను నాలుగైదు రోజులే నడిపే మూడ్‌లో ఉన్నారు. మమ్మల్ని అడ్వయిజ్ మాత్రమే ఇవ్వాలని సీఎం అన్నారు. కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అంటున్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసింది. ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు చెప్పాం. బీఏసీ పెట్టకుండానే బిల్స్ ఎలా పెడతారు అని అడిగాము. పెళ్ళిళ్లు ఉన్నాయని సభ పెట్టకపోవడం ఏంటని అడిగాము. కనీసం 15 రోజులు ఈసారి సభ నడపాలని బీఆర్ఎస్ నుంచి అడిగాం. ప్రతిరోజూ జీరో అవర్ పెట్టాలని అడిగాం. టీషర్ట్‌లతో ఎందుకు రానియడం లేదని గట్టిగా అడిగాము. మీ నాయకుడు రాహుల్ గాంధీ టీ షర్ట్‌లతో వెళ్ళాడు కదా అని గుర్తు చేశాము. బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారు' అంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. స్పీకర్ ఛాంబర్ లో బీఏసీ భేటీ జరిగింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం హరీష్ రావు, ఎంఐఎం సభ్యులు హాజరయ్యారు. కాగా.. సభలో మీరు కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అనడంతో బీఆర్ఎస్ వాకౌట్ చేసిందన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసిందని హరీష్ రావు తెలిపారు. సభ పని దినాలు అజెండా పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని నిరసన తెలిపామన్నారు. సభ గంటన్నర పాటు కొనసాగిందన్నారు.

## నేడే జమిలి బిల్లు

జమిలి సహా ఇతర బిల్లులు కూడా ప్రవేశపెట్టి ఉభయ సభలను సాధ్యమైనంత త్వరలో వాయిదా వేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వ వర్గాల ప్రకారం.. 2029లో జమిలి ఎన్నికలు జరిపించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిసింది. 2029లో లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయని, స్థానిక సంస్థల ఎన్నికలను కూడా జమిలి పరిధిలోకి తీసుకురావడం 2034 నాటికి జరుగుతుందని అధికార వర్గాలు అంటున్నాయి. జమిలి ఎన్నికలకు ప్రధాన అడ్డంకులను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. వివిధ రాజకీయ పార్టీలను ఒప్పించి రాజ్యాంగ సవరణలు సాఫీగా జరిగేలా చూడడం ప్రధానమైనది. అలాగే జనాభా లెక్కల సేకరణ, నియోజకవర్గాల పునర్విభజన కూడా ఈలోపు పూర్తి చేయాల్సి ఉంటుంది.వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణను, 2027 నాటికి నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ అమలు చేసే నియోజకవర్గాల గుర్తింపును పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, పార్లమెంటుతో పాటు ఏదైనా రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితులు ఉంటే?.. అలాంటి సందర్భంలో ఏం చేయాలో నిర్దేశించే నిబంధనను రాజ్యాంగ సవరణ బిల్లులో పొందుపరిచింది. ఆ రాష్ట్ర ఎన్నికలను తర్వాత నిర్వహించేలా రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసే వెసులుబాటు కల్పించింది.

## ఏడాదిలో మావోయిస్టులను ఏరివేస్తాం

చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గుండం గ్రామంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం పర్యటించారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా ఇలాకాగా భావించే ప్రాంతంలోని గుండం గ్రామానికి అమిత్ షా ఉదయం 11 గంటలకు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన పాఠశాలను ప్రారంభించారు. చిన్నారులతో సరదాగా మాట్లాడారు. అనంతరం గ్రామంలో చెట్టు కింద ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులతో మాట్లాడారు. ఏళ్లు గడుస్తున్నా గ్రామం అభివృద్ధి చెందలేదని, పక్కా ఇళ్లు, రోడ్లు కూడా కనిపించడం లేదని, ఈ పరిస్థితికి మావోయిస్టులే ముఖ్య కారణమని అమిత్ షా అన్నారు. 2026 నాటికి ఛత్తీసగఢ్‌లో మావోయిస్టులు లేకుండా చేస్తామని చెప్పారు. ఇప్పటికైనా మావోయిస్టులు తుపాకులు వీడాలని, లొంగిపోవాలని సూచించారు.గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వచ్చే ఏడాదిలోపు అన్ని గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రోడ్డు సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ప్రతీ పేద కుటుంబానికి పక్కా ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రభుత్వం పాఠశాల ఏర్పాటు చేసిందని, ప్రతీ చిన్నారిని బడికి పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని చెప్పారు. చదువుకుంటేనే కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా పోలీసు క్యాంపులో చెప్పాలని, అన్ని రకాలుగా బలగాలు ఆదుకుంటాయని తెలిపారు. ప్రతీ కుటుంబం ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా తదితర వివరాలను క్యాంపులో నమోదు చేసుకోవాలని సూచించారు.

# బీఏసీ లేకుండానే 2 బిల్లులు

(మొదటి పేజీ తరువాయి)

తొలిరోజు టీ షర్టులతో వస్తే ఎందుకు ఆపారని మీటింగ్?లో నిలదీశామని హరీశ్‌రావు తెలిపారు. టీషర్టుతో పార్లమెంటుకు రాహుల్ వెళ్లట్లేదా అని ప్రశ్నించారు. లగచర్ల రైతులకు బేడీలపై చర్చించాలంటే స్పందించట్లేదన్నారు. సభలో పర్యాటకం కంటే లగచర్ల రైతులపై చర్చే ముఖ్యమని చెప్పామన్నారు. ప్రతి రోజూ జీరో అవర్ ఉండాలని కోరినట్లు హరీశ్‌రావు తెలిపారు.అయితే ఈ ఆరోపణలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ జరిగిందని స్పష్టం చేశారు. బీఏసీలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరిగ్గాలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నడుపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారని, ఈ విషయం పదేళ్లు పాలించిన వారికి ఇది తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పినట్లు సభ పనిదినాలు ఉండాలంటే ఎలా అని ప్రశ్నించారు. తాను ఎల్‌వోపీగా ఉన్నప్పుడు గత ప్రభుత్వం ఇలాగే చేసిందన్న విషయం తనకు తెలియదా అన్నారు. ఇప్పుడు కూడా సభ ఎన్ని రోజులు జరపాలో స్పీకరే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు.శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభ రేపటికి వాయిదా పడింది. సభా మర్యాదలు దెబ్బతీసేలా సభ్యులు వ్యవహరిస్తున్నారని స్పీకర్? ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. అయితే బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశారు. సభా పని దినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు టీ షర్ట్స్‌పై బీఏసీలో వాడి వేడి చర్చ జరిగింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీ షర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీష్ రావు ప్రశ్నించారు. బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. గంట సేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్ల మాజీ మంత్రి తెలిపారు. 'మేము 15రోజులు సభ పెట్టాలని అడిగాము. సభను నాలుగైదు రోజులే నడిపే మూడ్‌లో ఉన్నారు. మమ్మల్ని అడ్వయిజ్ మాత్రమే ఇవ్వాలని సీఎం అన్నారు. కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అంటున్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసింది. ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు చెప్పాం. బీఏసీ పెట్టకుండానే బిల్స్ ఎలా పెడతారు అని అడిగాము. పెళ్ళిళ్లు ఉన్నాయని సభ పెట్టకపోవడం ఏంటని అడిగాము. కనీసం 15 రోజులు ఈసారి సభ నడపాలని బీఆర్ఎస్ నుంచి అడిగాం. ప్రతిరోజూ జీరో అవర్ పెట్టాలని అడిగాం. టీషర్ట్‌లతో ఎందుకు రానియడం లేదని గట్టిగా అడిగాము. మీ నాయకుడు రాహుల్ గాంధీ టీ షర్ట్‌లతో వెళ్ళాడు కదా అని గుర్తు చేశాము. బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారు' అంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. స్పీకర్ ఛాంబర్ లో బీఏసీ భేటీ జరిగింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం హరీష్ రావు, ఎంఐఎం సభ్యులు హాజరయ్యారు. కాగా.. సభలో మీరు కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అనడంతో బీఆర్ఎస్ వాకౌట్ చేసిందన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసిందని హరీష్ రావు తెలిపారు. సభ పని దినాలు అజెండా పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని నిరసన తెలిపామన్నారు. సభ గంటన్నర పాటు కొనసాగిందన్నారు. సభలో మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్? సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. దీంతో సభ్యుల వద్ద ప్లకార్డులను తీసుకురావాలని మార్షల్స్?కు స్పీకర్? ఆదేశించారు. ప్లకార్డులను మార్షల్స్?కు ఇస్తే మాట్లాడే అవకాశమిస్తామని స్పీకర్? సభ్యులకు సూచించారు. విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభను రేపటికి వాయిదా వేశారు. శాసనసభలో బీఆర్ఎస్? నేతల తీరును ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్? బాబులు ఖండించారు. పర్యాటక అంశంపై మంత్రి మాట్లాడుతుంటే అడ్డుకున్నారని మండిపడ్డారు. సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదని ఆక్షేపించారు. సభా మర్యాదకు భంగం కలిగించడం సరికాదని భట్టి విక్రమార్క హితవుపలికారు. సభాపతిపై విపక్ష సభ్యులకు గౌరవం ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు శాసనసభలో బీఆర్ఎస్ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించడాన్ని మంత్రి శ్రీధర్?బాబు తప్పుపట్టారు. సభా సంప్రదాయాలను విపక్షాలు గౌరవించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్? ఆదేశాలను సభ్యులు పక్కనపెట్టడం సరికాదన్నారు.

# కేటీఆర్‌పై 'ఫార్ములా' అస్త్రం!

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావుపై 'ఫార్ములా%-%ఈ' అస్త్రం ప్రయోగించేందుకు కాంగ్రెస్ సర్కారు సిద్ధమైంది. ఈ వ్యవహారంపై ఏసీబీ విచారణ ప్రారంభించాలని సోమవారం సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ భేటీలో నిర్ణయం తీసుకుంది. దీనిపై తక్షణమే ఏసీబీకి లేఖరాయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించినట్టు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్‌ను తక్షణమే అరెస్టు చేస్తారా? అన్న అంశంపై తీవ్రస్థాయిలో ఊహాగానాలు జరుగుతున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ మంత్రివర్గ భేటీ తర్వాత కొందరు మంత్రులు వ్యాఖ్యలు చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది. నిజానికి రాష్ట్రంలో రాజకీయ బాంబులు పేలుతాయని గతంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించిన సమయంలోనే.. 'ఫార్ములా%-%ఈ' రేసు వ్యవహారంలో కేటీఆర్‌ను అరెస్టు చేయవచ్చంటూ ప్రచారం జరిగింది. సోమవారం సాయంత్రం అసెంబ్లీ కమిటీ హాల్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిసింది. 'ఫార్ములా%-%ఈ' కార్ రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్‌పై విచారణ చేపట్టేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై రాష్ట్ర మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే ఏసీబీ విచారణ ప్రారంభించాలని నిర్ణయించినట్టు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ అంశంపై సూటిగా స్పందించేందుకు ప్రభుత్వ వర్గాలు నిరాకరించాయి. 'విదేశీ కంపెనీలైన ఫార్ములా%-%ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు నేరుగా ప్రభుత్వ నిధులను చెల్లించే విషయంలో నిర్ణయాధికారం నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌కు ఉందా? రిజర్వు బ్యాంకు అనుమతి లేకుండా విదేశీ కంపెనీలకు నేరుగా ప్రభుత్వ నిధులను చెల్లించవచ్చా? ఈ విషయంలో నిబంధనల ఉల్లంఘన ఏమైనా జరిగిందా? అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఈ ఒప్పందం ఎలా చేసుకుంటారు?' అనే అంశాలపై ఏసీబీ విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది.

భారీగా డబ్బులు చేతులు మారాయని..

ఫార్ములా%-%ఈ కార్ల రేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా డబ్బులు చేతులు మారాయని మంత్రివర్గం అనుమానాలు వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఆ క్రీడల నిర్వహణతో రాష్ట్రానికి రూ.7 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఇటీవల కేటీఆర్ పేర్కొన్న నేపథ్యంలో... ఈ విషయాలను ఆయన ఏసీబీకి చెప్పుకోవాలని కీలక మంత్రి ఒకరు పేర్కొన్నారు. కేటీఆర్ అరెస్టు భయంతోనే ఇంటి దగ్గర కాపలా పెట్టుకున్నారని, కేంద్రంలోని పెద్దలను కలిసేందుకు ఢిల్లీకి వెళ్లారని ఆరోపించారు. ఎవరినో అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందా?, బీఆర్ఎస్ నేతలు అహంకారంతో మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. 'ఫార్ములా%-%ఈ' కారు రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్‌తోపాటు ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, ఇతర అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిందేనని కీలక మంత్రి ఒకరు పేర్కొన్నారు. అరవింద్‌కుమార్ విచారణకు కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ (డీఓపీటీ) అనుమతి అవసరం లేదని.. సీఎస్ అనుమతిస్తే సరిపోతుందని తెలిపారు. అధికారిపై నేరారోపణలు నమోదు చేసే సమయంలోనే డీఓపీటీ అనుమతి అవసరమని వెల్లడించారు. ఫార్ములా%-%ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ), ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలపై సైతం ఏసీబీ విచారణ చేపడుతుందని, వాటికి కూడా నోటీసులు ఇస్తుందని పేర్కొన్నారు. కేటీఆర్ మౌఖిక ఆదేశాలతోనే ఆ రెండు కంపెనీలకు నిధులు చెల్లించినట్టు అరవింద్‌కుమార్ ఇప్పటికే తెలిపారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నా అధికారికంగా వెల్లడించలేదు. వీటిపై అసెంబ్లీలోనే ప్రకటన చేయనున్నట్టు తెలిసింది.

# లగచర్ల రచ్చ!

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: 'లగచర్ల'ఘటనపై సోమవారం శాసనసభ అట్టుడికింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సభ్యుల నిరసనలు, నినాదాలతో హోరెత్తింది. 'రాష్ట్రంలో పర్యాటక విధానం'అంశంపై మంత్రి జూపల్లి కృష్ణారావు లఘుచర్చను ప్రారంభించగానే బీఆర్ఎస్ సభ్యులంతా లేచి.. 'లగచర్ల'రైతుల నిర్బంధం, అరెస్టులపై చర్చించాలని పట్టుబట్టారు. స్పీకర్ అంగీకరించకపోవడంతో ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన తెలిపారు. అధికార పక్షం నుంచి డిప్యూటీ సీఎం భట్టి, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు లేచి బీఆర్ఎస్ సభ్యుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. అయినా బీఆర్ఎస్ సభ్యులు నిరసన కొనసాగించారు. ఈ గందరగోళంలో సభను కొనసాగించలేక మంగళవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో ఫార్మా విలేజీ భూసేకరణను ప్రతిఘటించిన రైతులను నిర్బంధించిన ఘటనపై చర్చించాలంటూ టి.హరీశ్‌రావు, ఇతర బీఆర్ఎస్ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు ప్రశ్నోత్తరాలు ముగిసిన తర్వాత స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. దీనితో పార్టీ సభ్యులంతా నిలబడి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం..దోపిడీ రాజ్యం.. దొంగల రాజ్యం.. నహీ చలేగా.. తానా షాహీ నహీ చలేగా..'అని నినాదాలు చేశారు. దీనితో సభను కొద్దిసేపు వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

**వెనక్కి తగ్గని బీఆర్ఎస్ సభ్యులు**

సభ తిరిగి ప్రారంభం కాగానే బీఆర్ఎస్ సభ్యులు తమ నిరసన కొనసాగించారు. ఈ గందరగోళం మధ్యే పర్యాటక విధానంపై లఘు చర్చను ప్రారంభించాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్పీకర్ సూచించారు. కానీ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలతో గందరగోళ వాతావరణం నెలకొంది. దీనిపై స్పీకర్ కల్పించుకుని... బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులను అప్పగించి ఎవరి స్థానాల్లో వారు కూర్చుంటే హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశం ఇస్తామని చెప్పారు. అయితే ముందు మాట్లాడేందుకు అవకాశమిస్తే ప్లకార్డులను అప్పగిస్తామని హరీశ్‌రావు బదులిచ్చారు. స్పీకర్ అవకాశం ఇవ్వకపోవడంతో నిరసనను కొనసాగించారు.

# పోలవరం ఎపికి గేమ్ ఛేంజర్

పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి లైఫ్ లైన్ అవుతుందన్నారు. గొల్లపల్లి, బనకచర్లకు మూడు దశల్లో అనుసంధానం చేయవచ్చున్నారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణ పనులపై అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరంకు పనులకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు అధికారులు వెల్లడించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నీటి సమస్య లేకుండా చేయొచ్చని ఆయన అన్నారు. పోలవరం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ప్రాజెక్టు.. 2014-19 మధ్య రేయింబవళ్ళు పని చేశామని ఆయన అన్నారు. టీడీపీ హయాంలో 72శాతం పనులు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. 2019లో ప్రభుత్వం మారిన వెంటనే కాంట్రాక్టర్లను మార్చారని, రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టు ను నాశనం చేసారన్నారు. కుట్ర, కుతంత్రాలు, రాజకీయాలతో ప్రాజెక్టు సర్వ నాశనం చేసారని, 2020తర్వాత వచ్చిన వరదలతో గ్యాప్ 1 లో రెండు వందల మీటర్ల మేర అగాధాలు ఏర్పడ్డాయని, వైబ్రో కాంపాక్షన్ ద్వారా ఇసుకతో ఆగాధాలు పూడ్చి పనులు చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్లక్ష్యం చేయడం వల్ల2,400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని, ఖీఓఅ, ఒఓఅ కెనాల్ పనులు పూర్తి చేయాల్సి ఉందని, పోలవరం 2026అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నామన్నారు సీఎం చంద్రబాబు. ఎప్పుడెప్పుడు ఏ పని చేయాలనే విషయంలో అధికారులు పూర్తి క్లారిటీతో ఉండాలి..ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యేదని, పట్టిసీమ లేకుండా ఉంటే కృష్ణ డెల్టా ఎడారిగా మారేదన్నారు. ఒక వ్యక్తి అలసత్వానికి పోలవరం ఒక నిదర్శనమని, నాశనం అయినా ప్రాజెక్టు ను గాడిలో పెట్టడమే కాకుండా పూర్తి చేయడం లక్ష్యమన్నారు సీఎం చంద్రబాబు. తెలిసి చేసినా , తెలియక చేసినా తప్పు తప్పే అని చంద్రబాబు అన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కూడా రాష్ట్రానికికి నీటి సమస్య ఉండదని తెలిపారు.

# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

## గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాండ్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

# అప్పులపై ఆర్థిక మంత్రి తప్పుడు నివేదిక

### బీఆర్‌ఎస్‌కు భంగం కలిగిలా హక్కుల ఉల్లంఘన : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అప్పులపై రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఉద్దేశపూర్తంగా తప్పుడు సమాచారం ఇచ్చారని, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించినందుకు సభా హక్కుల ఉల్లంఘటన నోటీసు ఇస్తున్నామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అప్పులపై ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవం అని 'హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్' పేరుతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన నివేదిక నిరూపించింది. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ.3,89,673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించింది. అప్పులపై రాష్ట్ర ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించారు. అందువల్ల తెలంగాణ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామని ఎక్స్ వేదికగా కేటీఆర్ వెల్లడించారు.

# అసెంబ్లీలో రైతుల అరెస్టులపై చర్చించాలి

### జైల్లో ఉండాల్సిన తప్పుడు రైతులు ఏం చేశారు : పాడి కౌశిక్‌రెడ్డి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీలో చర్చించాల్సింది టూరిజంపై కాదని లగచర్లలో రైతులను అక్రమంగా అరెస్టు చేయడంపై చర్చించాలని బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. లగచర్ల రైతులు చేసిన తప్పేంటని ప్రశ్నించారు. నెల రోజులుగా జైల్లో వేసేంత తప్పు అన్నదాతు ఏం చేశారని నిలదీశారు. గుండెపోటు వచ్చిన హీరా నాయక్‌ను బేడీలు వేసి దవాఖానకు తీసుకెళ్లారని మండిపడ్డారు. తద్వారా యావత్ తెలంగాణ రైతులను అవమానించారని చెప్పారు. లగచర్లలో జరిగిన టెర్రర్‌పై చర్చ జరగాలని వాయిదా తీర్మానం ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌తో కలిసి ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అదానీ, అల్లుడు, అన్నదమ్ముల కోసం రేవంత్ భూసేకరణ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం తప్ప రాష్ట్రంలో ఏమీ లేదని విమర్శించారు. వెంటనే ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికలు వస్తే రేవంత్ పీడ వదలిపోతుందని రైతులు అనుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రిపై 75 లక్షల మంది రైతులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అప్పులపై కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. ఆర్బీఐ హ్యాండ్ బుక్‌లో పేర్కొన్నదాని ప్రకారం తెలంగాణ అప్పు రూ.3 లక్షల 17 వేల కోట్లే. కానీ, అప్పు రూ.7 లక్షల కోట్లంటూ రాష్ట్ర ఆర్థిక మంత్రి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని చెప్పారు. మంత్రి భట్టి విక్రమార్కపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులిస్తామని వెల్లడించారు.

# ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్

### ఎంత తప్పించుకున్న కాంగ్రెస్ పాలనను ఎండగడతాం : జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నాయకులు జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజలపై పడిందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో బడాబాబులకు దోచిపెట్టే కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని తెలిపారు. జైలులో ఉన్న లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల ఘటనపై చర్చకు కోరితే ప్రభుత్వం పారిపోయిందని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కాదన్న విషయం గుర్తించాలని జగదీశ్ రెడ్డి సూచించారు. స్పీకర్ మా నోరు నొక్కుతున్నారని తిట్లు తిట్టేవారికే అవకాశం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. లగచర్ల రైతుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తిపై ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలన నుంచి పారిపోతోందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.


## బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణాల

# అభివృద్ధికి కోట్లాది రూపాయలు

### కాంగ్రెస్ పాలనలో ఒక్కరూపాయి కూడా ఇవ్వడం లేదు

### కాంగ్రెస్ నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న గ్రామాలు, పట్టణాలు

### చిన్నచిన్న బిల్లులు చెల్లించటానికి కూడా కాంగ్రెస్ పేచీ : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్‌ఎస్ పాలనలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చామని మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు అన్నారు. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ పల్లెలకు పోతే చికన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థాయికి పరిస్థితి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనినిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలిసిపోతున్నదని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో భాగంగా సర్పంచులకు పెండింగ్ బిల్లులపై హరీశ్‌రావు ప్రశ్నలేవనెత్తారు. దీనికిగాను మంత్రి సీతక్క సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.691 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ చిన్న కాంట్రాక్టర్లకు సంవత్సరకాలం నుంచి 691 కోట్లు నిధులు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ప్రభుత్వం గోస పెడుతున్నదని విమర్శించారు. చివరికి వారు గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారని అయినా లాభం లేదని చలో అసెంబ్లీకి పిలుపునిస్తే వారిని అరెస్టు చేస్తున్నారని చెప్పారు. 'బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్భుతంగా కేసీఆర్ నాయకత్వంలో తీర్చిదిద్దబడ్డాయి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చాం. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వకపోవడంతో ఈ సమస్య వచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీయల అవార్డులను ప్రకటిస్తే వాటిలో టాప్ 20లో 19 తెలంగాణ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ ఘనత కేసీఆర్, బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. ఆ రకంగా పల్లెలలను చేశాం. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్యాంకరు, ట్రాలీ, నర్సరీ, డంప్‌యార్డ్, వైకుంఠధామం పెట్టి తెలంగాణ పల్లెలను దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్‌ఎఫ్‌సీ నిధులు విడుదల కావడం లేదు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈజీఎస్ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను దారిమళ్లించారు. జీపీ జనరల్ ఫండ్స్.. వాళ్ల డబ్బులు వాళ్లు ఖర్చుపెట్టుకోవడానికి ఆర్థికశాఖ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో చెక్కులు పాసవకపోవడంతో నేడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి, బంగారం కుదవపెట్టి పనిచేస్తే బిల్లులు ఇవ్వరా?.

ఒక్క నవంబర్ నెలలో బడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్ల బిల్లులు ఇచ్చారు. రూ.5 లక్షలు, రూ.10 లక్షల పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల బిల్లులను చెల్లించకుండా పగబట్టి, కక్షతో వారిని ఇబ్బంది పెడుతున్నారు. గ్రామ పంచాయతీలకు క్రమంతప్పకుండా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో తెలంగాణకు పోతే చికన్‌గున్యా వ్యాధులు వస్తున్నాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థితికి పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని బట్టి పల్లెలను కాంగ్రెస్ సర్కార్ ఏవిధంగా నిర్లక్ష్యం చేసిందో అర్థమవుతుంది. ఇది మన రాష్ట్రానికే కాదు, మన దేశానికే అవమానం. మీ పాలన ఈ విధంగా ఉన్నది. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు దిగిపోయి తొమ్మిది నెలలైనా ఇంకా వారికి జీతాలు చెల్లించలేదు. ఒకటో తేదీన జీతాలిస్తున్నమని గొప్పగా చెబుతరు.. కానీ జెడ్పీ చైర్మెన్లకు జెడ్పీటీసీలు, ఎంపీటీలకు ఇంప్పటికీ వారికి మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వారికి స్పష్టమైన తేదీ చెప్పాలి. పంచాయతీ ఎన్నికలలోపు వారికి జీతాలు చెల్లించాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రాజీవ్‌గాంధీ తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం, గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తామన్నరు. క్రమంతప్పకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలకు పింఛన్లు ఇస్తామన్నరు. అవేమీ చేయకుండా కనీసం జీతాలు కూడా ఇస్తాలేరు. వారి జీతాలు, పెండింగ్ నిధులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తరో స్పష్టంగా చెప్పాలని' హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాగా, సర్పంచుల పెండింగ్ బిలులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకపోవడంతో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

# పంచాయితీలకు బిల్లుల చెల్లింపు

### అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ

### ప్రభుత్వం తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్


### బకాయిల రాష్ట్రమితి అంటూ సీతక్క కౌంటర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాడి వేడిగా చర్చ జరిగింది. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు విడుదల చేస్తున్నారని..కానీ సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. రూ.691 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వమే ఈ బకాయిలు చెల్లించాల్సి ఉంటే బాగుండేదని చురకలంటించారు. బిఆర్ఎస్ అంటే బకాయిల రాష్ట్ర సమితిగా మారిందని దుయ్యబట్టారు. సర్పంచ్ ల బకాయిలు తమ ప్రభుత్వానికి బిఆర్ఎస్ వారసత్వంగా ఇచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నెలా రూ.274 కోట్లు గ్రామ పంచాయతీలకు ఇచ్చామని హరీశ్ చెప్పారు. అయితే ప్రభుత్వ తీరునకు నిరసనగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సోమవారం ఉదయం మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ.. సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ. 691 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు వస్తున్నాయి విమర్శించారు. ఏడాదిగా బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెడుతున్నారని నిలదీశారు. గవర్నర్, మంత్రులను కలిసి సర్పంచులు మొరపెట్టుకున్నారని.. చలో అసెంబ్లీ చేపడితే నిరసనకారులను అరెస్టు చేశారని చెప్పారు. అయితే, సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వట్లేదని బిఆర్ఎస్ మెంబర్స్ నిరసన తెలుపుతూ..శాసనసభ నుంచి వాకౌట్ చేశారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

### ఉద్యోగాల ఖాళీల అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జాబ్ కేలండర్ ఆధారంగా ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని దశలవారీగా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. కాగా, 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, ఈ ఏడాది ఆగస్టు 3న గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించి కాంగ్రెస్ సర్కారు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుంది. నోటిఫికేషన్ తేదీ, దరఖాస్తు గడువు, రాత పరీక్ష తేదీ లాంటి పూర్తి వివరాలు అందులో పొందుపరుస్తుంది. కానీ రేవంత్ సర్కారు ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఇవేవీ లేవు. కేవలం ఫలానా నెలలో నోటిఫికేషన్ ఇస్తాం.. ఫలానా నెలలో పరీక్ష నిర్వహిస్తామన్న వివరాలు మాత్రమే ప్రకటించారు.

## ఎడిటోరియల్



# రక్షణ కవచం నిర్లక్ష్యం ఫలితం

**నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రయాణం ప్రమాదకరమైనదిగా మారింది. ఇటీవల కాలంలో పెరుగుతున్న ఘటనలు ..మన ముందున్న లెక్కలు ఈ విషయం చెబుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్ ప్రమాదలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారు కూడా ద్విచక్ర వాహనదారులే అధికం. దీనికి వారి నిర్లక్ష్యం కూడా కారణమవుతోంది. బైక్ నడపడంలో తాము నేర్పరులమని, హెల్మెట్ అవసరం లేదని, ఇది శిరోభారమని భావించేవారు మనలో చాలా మందే ఉన్నారు. హెల్మెట్ భారం కాదు అది ఒక రక్షణ కవచం.**

యువత బైక్ ఎక్కితే చాలు రయ్ రయ్ మని దూసుకుపోతుంటారు. మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి.

శరీరానికి తలకాయ ప్రధానం, ఇంద్రియాలలో నైనం ప్రధానం, షడ్రుచులలో ఉప్పు ప్రధానం, నదులకు నీరు ప్రధానం' అని సుభాషిత రత్నావళి చెబుతుంది. కానీ, శిరస్సుకు శిరస్త్రాణం

ప్రధానం అని జీవితం చెబుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. హెల్మెట్ లేకపోతే ఏమౌతుందిలే


అన్న చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు. దేశంలో ప్రతి గంటకూ దాదాపు 53 ప్రమాదాలు, 19 మరణాలు జరుగుతున్నాయి. దీనిలో 45శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలే. దేశంలో ప్రస్తుతం యువ జనాభా ఎక్కువగా వుంది. అయితే, ప్రస్తుతం 15 ఏళ్ల లోపు వున్న బాలల శాతం 2036

నాటికి గణనీయంగా తగ్గనుందని 'భారతదేశంలో మహిళలు–పురుషులు 2023' నివేదిక వెల్లడిస్తోంది. దీనికంటే ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ద్విచక్ర వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువమంది యువతే కావడం. తెలుగు రాష్ట్రాలలో హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడుపేవారి సంఖ్య అధికంగా ఉంది. హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఎ.పి హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. తాజాగా 'హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని, గత జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఏపీలో 667 మంది చనిపోయారని' తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హెల్మెట్ వినియోగించేలా చేయడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని, పోలీసుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి నెలకొందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక పరిమితి వరకే బండి వేగం మన చేతుల్లో వుంటుంది. ఆ పరిమితి దాటితే ఆ వేగాన్ని కంట్రోల్ చేయడం కష్టం. వేగాన్ని నియంత్రించుకోలేకపోతే అది ప్రమాదానికి దారితీస్తుంది. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని 'మోటారు వాహనాల చట్టం

1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి. దీని ప్రకారం జరిమానా విధించడమే కాదు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది.

మనం ప్రయాణించే రోడ్డు రేస్ ట్రాక్ కాదు. వాహనం ఎక్కగానే రేసింగ్ మూడ్‌లోకి వెళ్లిపోవడం వల్ల కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. టైర్లు, బ్రేకులు, బైక్ కండిషన్ పట్ల శ్రద్ధ పెట్టాలి. చాలావరకు రోడ్డు ప్రమాదాలు, టైర్లు, బ్రేకులు విఫలమవడం వల్లనే జరుగుతాయి. హెల్మెట్ ధరిస్తే? ప్రాణాలు కోల్పోకుండా కనీసం గాయాలతోనైనా బయటపడే అవకాశం వుంటుంది. హెల్మెట్లు ప్రమాదాలలో మరణాన్ని నివారించగలవు, నిరోధించగలవు. అయితే, అది మాత్రమే చాలదు. బైక్ నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీకే కాదు, తోటి ప్రయాణీకులకు కూడా ప్రమాదమే నన్న విషయం గుర్తించాలి.

# హైదరాబాద్ రెండో రాజధాని దిశగా అడుగులు పడుతున్నయా?



**ఈ**మధ్య సుప్రీంకోర్టు ఢిల్లీ నగరాన్ని ఏం చేయబోతున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉందని,. తాను ఎప్పుడు ఢిల్లీకి వచ్చినా అనారోగ్యం పాలవుతున్నానని ఇటీవల చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిణామాల మధ్య ఢిల్లీని దేశ రాజధానిగా ఇంకా కొనసాగించాలా అని సాక్షాత్తు సీనియర్ కాంగ్రెస్ నేత శశి థరూర్ ఈ మధ్య కాలంలో చేసిన వ్యాఖ్యలు ఆలోచింపదగినవి. థరూర్ వ్యాఖ్యలు దేశ రాజధానిపై మరోసారి దేశవ్యాప్త చర్చకు దారితీశాయి..

దక్షిణాదిన రెండో రాజధాని ఉండాలన్న ప్రస్తావన చాలా దశాబ్దాలుగా వస్తున్నదే. దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ ఉండాలన్న చర్చ స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే వచ్చింది. ఈ ప్రతిపాదనను రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన 'థాట్స్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్' అనే పుస్తకం 11వ అధ్యాయంలో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని స్వయంగా ప్రతిపా దించారు. దీనికి అనుకూలంగా కొన్ని బలమైన కారణాలను కూడా చూపారు. మన శత్రు దేశాలైన పాకిస్తాన్, చైనా దేశ సరిహద్దుకు ఢిల్లీ కేవలం 300 కిలోమీటర్ల దూరంలో ఉందని. కానీ, హైదరాబాద్ సుదూరంగా ఉండటం దేశ భద్రతాపరంగా, అన్ని వాతావరణ పరిస్థితులకు అనువైన ప్రాంతమని గట్టిగా వాదించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారింది. గతంలో హైదరాబాద్‌లో ఎత్తైన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరైన అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ హైదరాబాద్‌ను రెండో రాజధానిగా అంబేద్కర్ గుర్తు చేసినప్పుడు కూడా ఈ చర్చ జరిగింది. మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ఎప్పటికైనా హైదరాబాద్ దేశానికి రెండో రాజధానిగా అవుతుందన్న నమ్మకం ఉందన్నారు. ఇదిలావుంటే, గత ఏడాది రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత నుంచి ముఖ్యమంత్రి హోదాలో తీసుకుంటున్న చర్యలన్ని భవిష్యత్తు దృష్ట్యా హైదరాబాద్‌ను మహా విశ్వనగరంగా మార్చే ప్రయత్నంలో తీసుకుంటున్నవే. ఢిల్లీ తరహా పరిస్థితులు తలెత్తకుండా హైదరాబాద్ రెండో రాజధాని ఖచ్చితంగా కావొచ్చనే ముందుచూపుతోనే హైడ్రాలాంటి కఠిన చర్యలు తీసుకుంటున్నారని రాజకీయ విమర్శకులు ప్రశంసిస్తున్నారు. అలాగే, కాలుష్యరహిత నగరంగా మార్చేందుకు డీజిల్/పెట్రోల్ వాహనాలను తరలించి పొల్యూషన్ రహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం వెనక కారణం కూడా ఇదేనని కొందరి వాదన. అలాగే, ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లోని 258 ప్రపంచ నదులలో అత్యంత కాలుష్యంగా మూసీ నది 22వ స్థానంలో ఉన్నట్లు ది ప్రొసీడింగ్స్ ఆఫ్ నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జర్నల్ లో ప్రచురితమైంది. కనీసం 70 కిలోమీ టర్ల మేర 48 రకాల క్యాన్సర్ కారకాలైన రసాయన అవశేషాలు లభించాయి. ఈ కలుషితమైన నీరు ప్రజల ఆరోగ్యానికి భారీగా హాని చేస్తోందనీ పరిశోధనలు తేల్చాయి. ప్రతిపక్షాల నుంచి ప్రభుత్వం ఎన్ని విమర్శలు ఎదుర్కొన్నా మూసీ పునరుజ్జీవానికి కట్టుబడి ఉంటామని ప్రకటించ డం, అలాగే ఉన్న నగరంపై మరింత జనసాంద్రత పెరగకుండా ఫోర్త్ సిటీ ఆలోచన కూడా వెనుక కూడా రెండో రాజధాని వ్యూహమే ఉన్నట్లు అనుకోవచ్చేమో! అలాగే, 2019 మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో రెండో రాజధాని ఆలోచనకు మద్దతు ఇచ్చారు. ఇక రెండో రాజధాని ఆలోచన బీజేపీకి ఖచ్చితంగా ఉందని ఆ నాయకుల వ్యవహార శైలి, మాటలు తదితర పరిణామాలతో వెల్లడవుతూ వస్తోంది. రీజనల్ రింగ్ రోడ్డు అనుమతి, విస్తరణ వెనుక బీజేపీ ఆలోచన లేకపోలేదనే అభిప్రాయం విశ్లేషకుల్లో ఉంది. తెలంగాణలో అధికారంలోకి రావాలని భావిస్తున్న బీజేపీ ఇక్కడ తన బలాన్ని పెంచుకునేందుకు అన్ని అస్త్రశస్త్రాలు ప్రయో గించడానికి పావులు కదుపుతోంది. రెండో రాజధాని పేరుతో హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చితే తెలంగాణ మరోసారి భగ్గుమనే అవకాశం ఉంది. తెలంగాణకు గుండెకాయలాంటి హైదరాబాద్‌ను పూర్తిగా వేరు చేస్తే మాత్రం సమస్యే. హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ లాంటి ఒకటి అరా వ్యవస్థలు కేంద్రం

చేతిలో ఉంచుకొని, మిగతా పరిపాలన అంతా తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉంచితే సానుకూలత రావచ్చు. హైదరాబాద్ తెలంగాణకు దూరం కాకుండా చేయగలిగితేనే.. రెండో రాజధానికి ప్రజల నుంచి, పార్టీల నుంచి అభ్యంతరాలు రాకపోవచ్చు!

ఇక, దేశానికి హైదరాబాద్ రెండో రాజధాని ప్రతిపాదన అంత ఆషామాషీ విషయం కాదు. తెలంగాణ రాష్ట్ర ఆదాయం 50శాతం పైగా కేవలం హైదరాబాద్ నుంచే ఉంది కాబట్టి ఆ ఆదా యం నిస్సంకోచంగా తెలంగాణ కే చెందేలా ఏర్పడాలి. ఇటు తెలంగాణకు రాజధానిగా ఉంటూనే, అటు దేశానికి రెండో రాజధానిగా ఉంటే మంచిదే. రెండో రాజధానితో హైదరాబాద్ నగరమే కా కుండా నగరం చుట్టూ నలువైపులా ఉన్న అనేక ప్రాంతాలు భారీ ఎత్తున లబ్ది పొందే అవకాశాలు ఎక్కువ. అంతేకాదు, రెండో రాజధాని అందుబాటులో ఉండడం తెలంగాణ ప్రజల అభివృద్ధికి మంచి మార్గం కాగలుగుతుంది. ఒకవేళ రెండో రాజధానిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటే మాత్రం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశయాలను ఏ మాత్రం విస్మరించకూడదు. రెండో రాజధాని విషయంలో అదే కీలకాంశం అవుతోంది. ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న సమయంలో హైదరాబాద్ ను దేశానికి రెండో రాజధాని చేయాలనే ప్రతిపాదన శ్రీకృష్ణ కమిషన్ ముందుకు వచ్చింది. కానీ, అది పూర్తిగా తిరస్కరించినట్లు నాటి తెలంగాణ జేఏసీ చైర్మన్, ప్రొ. కోదండరాం చెప్పారు. హైదరాబాద్ ని దేశానికి రెండో రాజధా నిగా చేయాలనే ప్రతిపాదనను తాము స్వాగతిస్తామని ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో 2018లో ఇండియా టుడే సదస్సులో కేసీఆర్ స్పష్టంగా చెప్పారు. కానీ, నేడు అదే పార్టీ హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలని బీజేపీ కుట్రలు చేస్తోందని. దాన్ని అడ్డుకునే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని 2024 ఏప్రిల్ 29న కరీంనగర్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ద్వంద్వ వైఖరితో విరుచుకుపడిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్నప్పుడు ఒక రీతిగా, ప్రతిపక్ష స్థానంలో మరొక రీతిగా వ్యవహరించడం రాజకీయ అవకాశవాదానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. ఇలాంటి అవకాశవాద రాజకీయాలు క్షేమకరం కాదని వారు గుర్తుంచుకోవాలి.



## బాలీవుడ్ షో మ్యాన్‌కు శత నివాళి


భారతీయ సినిమాకు అసలు సిసలు షో మ్యాన్. బాలీవుడ్‌లో అత్యంత ప్రియతమ నటుడుగా నిలిచిపోయారాయన. 1947లో తొలి సినిమాతో మొదలై 1970ల మధ్య కాలం వరకూ ఇంకా కచ్చితంగా చెప్పాలంటే ఎమర్జన్సీకి కాస్త ముందు వరకూ ఆయన జైత్రయాత్ర సాగింది. ఈ కాలంలో తన చిత్రాలు, పాత్రలు ఈ దేశపు బహుళత్వానికి, సామాన్య ప్రజల సంస్కారానికీ సాహసానికి ప్రతీకగా నిలిచాయి. 'మేరా జూటా హై జాపానీ'తో మొదలుపెట్టి 'సర్ పే లాల్ టోపీ రూసీ' అంటూ అంతర్జాతీయతనూ ప్రవేశపెట్టాయి. ఇన్నిటితోనూ కలిపి చివరకు 'ఫిర్ భీ దిల్ హై హిందూస్తానీ' అన్నారు. రాజ్‌కపూర్, నర్గీస్‌లతో కూడిన ఆర్.కె స్టూడియో లోగో ఒక తరం హిందీ సినిమా వైభవానికి చిహ్నంగా చరిత్రలో స్థానం సంపాదించింది. బహుశా మరే నట దర్శకుడికీ

దక్కని అరుదైన స్థానం ఆయనది. 'జీనా యహా మర్నా యహా ఇస్కే శివా జానా కహా?' అంటూ రాజ్‌కపూర్ పాడిన పాట జీవన యాత్రలో మనిషి నిబద్ధతకూ నిశ్చయానికీ నిర్వేదానికి కూడా నిదర్శనం. ప్రపంచ సినిమాలో ప్రజా నటుడుగా సుస్థిర స్థానం పొందిన చార్లీ చాప్లిన్‌ను కూడా భారతీయ తెర రూపంలో ఇమిడ్చిన ఘనుడు రాజ్ కపూర్ . 24 ఏళ్ల వయస్సులోనే దర్శకత్వం చేపట్టిన రాజ్‌కపూర్ 'బర్సాత్' చిత్రంతో జనరంజక చిత్రాలకు కొత్త వ్యాకరణం సమకూర్చారు. నిజానికి తన మనసంతా సినిమానే వుంది గనక చదువు అబ్బదని తండ్రి పృథ్వీరాజ్ కపూర్‌ను ఒప్పించి సినిమాల్లోకి ప్రవేశించినపుడు రాజ్‌కపూర్ ఈ రంగానికే అంటిపెట్టుకుని వుంటానని, ఇచ్చిన మాట అక్షరాలా పాటించాడు. తను రూపొందించిన తొలి చిత్రం 'ఆగ్' వాణిజ్య విజయం సాధించలేకపోయింది. కానీ నర్గీస్‌తో కలసి చేసిన 'బర్సాత్' విజయఢంకా మోగించింది. హిందీ సినిమాలో ఒక జంట అలా చెరగని ముద్ర వేయడం వారిద్దరితోనే మొదలైంది. ఆ చిత్రంతోనే టైటిల్ సాంగ్ అనే కాన్సెప్ట్ కూడా వచ్చింది. శంకర్ జై కిషన్ల కలయిక కూడా సంగీత ప్రపంచంలో మొదటి ప్రయోగం.

## పావురాలతో మనుషులకు ప్రమాదమా?


**న**గర వాతవరణంలో పక్షుల మనగడ కష్టమవుతోంది. ఇప్పటికే అనేక రకాల పక్షులు నగరాల్లో కనుమరుగయ్యాయి. అయితే పావురాలకు మాత్రం ఇది వర్తించదు. పల్లె ప్రాంతాల్లో కన్నా నగరా ల్లోనే మనం పావురాను ఎక్కువగా చూస్తాం. సిటీస్‌లో వాటికి నీరు, ఆహారం అందుబాటులో ఉంటాయి. వాటిని చంపితినే జంతువులు దాదాపు ఉండవు. ఉన్నా చాలా తక్కువ. వీటికి తోడు ఎత్తయిన బిల్డింగులు, కిటికీలు, పైకప్పులు, వంతెనలు, ఫ్లైఓవర్లు, గోదాములు..ఇలా ఒకటేంటి, అవి నివసించడానికి ఎన్నో అనువైన ప్రదేశాలున్నాయి. అయితే, మెట్రో సిటీస్‌లో వీటి సంఖ్య పెరగటం మనుషులకు ప్రమాదంగా పరిణమిస్తోంది. పావురాల వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను పరిగణనలోకి తీసుకున్న పుణె మున్సిపల్ కార్పొరేషన్, వాటిని పోషించే వారిపై చర్యలు ప్రారంభించింది.

పావురాల రెట్టలు, ఈకలు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. వీటితోపాటు చర్మ సమస్యలు, అలర్జీలు, సైనసైటిస్ ప్రమాదం పెరుగుతుంది. కానీ, ఏదైనా ఒక జీవి జనాభా విపరీతంగా పెరిగితే అది పర్యావరణంపైనా ప్రభావం చూపుతుంది. పావురాల సంఖ్య పెరగడం పర్యావరణంలో అసమ తుల్యతకు సంకేతం.పావురాలు స్థానిక జాతులే. ఇళ్లలో పెంచుకోవడానికి పావురాలను మనుషులు అడవుల నుంచి గ్రామాలు, పట్టణాలకు తీసుకొచ్చారు. అంతకు ముందు అవి కొండా కోనల్లో తిరుగుతూ, పెద్ద పెద్ద బండరాళ్ల మధ్య గూళ్లు పెట్టుకుని జీవించేవి. చిన్న చిన్న పురుగులు, పండ్లు తిని బతికేవి. వీటి రెట్టల ద్వారా పండ్ల విత్తనాలు అడవి అంతటా వ్యాపించేవి. కానీ, ఇప్పుడు పక్షులకు అడవులలో తిండి సరిగా దొరకడం లేదు. పావురాలను డేగలు, గద్దలు వేటాడి చంపి తింటుంటాయి. తోడేళ్లు, నక్కలకు కూడా ఇవి చాలా ఇష్టమైన ఆహారం. తరచూ మనుషులు కూడా వీటిని వేటాడుతుంటారు. ఇంతకు ముందు ఈ పక్షులు అడవుల్లో చాలా ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు చాలా తగ్గాయి. నగరాల్లో వీటికి శత్రువులు పెద్దగా లేకపోవడం, రక్షణ ఎక్కువగా ఉండటం వాటి సంఖ్య పెరగడానికి కారణమైంది. పైగా ప్రజలు వాటికి తిండిగింజలు వేస్తూ వేటాడే శ్రమను తగ్గిస్తున్నారు. దీంతో సహజంగానే సంతానోత్పత్తి సులభమవుతోంది. పౌల్ట్రీలలో కోళ్లు పెరిగినట్లే, ఇక్కడ పావురాలు కూడా పెరుగుతున్నాయి. నగరాలు పెద్ద పౌల్ట్రీఫ్రామ్‌గా మారాయి. పావురాల సంఖ్య పెరిగేకొద్దీ ప్రకృతిలోని ఇతర జీవులపై దాని ప్రభావం పడుతుంది. ఇవి తమకంటే చిన్నసైజులో ఉండే పిచ్చుకల్లాంటి వాటిని వేధిస్తుంటాయి. అవి కట్టుకున్న గూళ్లను ఆక్రమిస్తుంటాయి. వాటి ఆహారాన్ని తినేస్తాయి. దీనివల్ల ఆహారపు కొరతతో చిన్నపక్షులు నశిస్తుంటాయి.ఒక్క పావురానిదే కాదు, ఏ పక్షి మల మూత్రాలైనా మన చుట్టూ ఎక్కువగా ఉంటే, అవి మనిషి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి.ఇక, పర్యావరణంలో పావురాలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అవి పెద్ద సంఖ్యలో పెరగడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ఏ ప్రదేశంలో ఎన్ని పక్షులు నివసించాలి అన్నదానిపై ఒక నిర్దిష్ట పరిమితి ఉంది. ఒక రకం జీవరాశి అధికంగా పెరిగితే, దానివల్ల ఇతర జీవులకు లభించే ఆహారం, నివాసం,



ఎగిరే స్థలం తగ్గుతాయి. అది వాటి జనాభా మీద ప్రభావం చూపిస్తుంది. పావురాలు అన్ని పరిస్థితులను తట్టుకుంటాయి. కొన్ని ఇతర పక్షుల మాదిరిగా కాకుండా, ఏ సమయంలోనైనా గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేయగలవు. నివాసానికి అనుకూల స్థలం, పుష్కలంగా ఆహారం, వేటాడే జంతువులు లేకపోవడంలాంటివి పావురాలు విపరీతంగా పెరగడానికి కారణమవుతున్నాయి. ఇప్పుడు నగరాలలో చాలా ప్రాంతాలను పావురాలు ఆక్రమించినట్లు కనిపిస్తుంది. వీటి కారణంగానే కాకులు, పిచ్చుకల్లాంటి కొన్ని పక్షులు కనిపించకుండా పోతున్నాయి. అయితే పావురాల సంఖ్య పెరగడం వల్లే ఇతర పక్షుల తగ్గిపోతున్నాయని చెప్పడం పూర్తిగా నిజంకాకపోవచ్చు. పట్టణీకరణతోపాటు, మరికొన్ని ఇతర కారణాల వల్ల కూడా ఇలాంటి పక్షులు కనుమరుగవుతున్నాయి. ఈ రెండింటిలో ఏది ఎంత వరకు కారణమన్నదాన్ని పరిశోధించాల్సి ఉంది.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేలలా అండగా ఉంటుంది...



## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటామని, అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ కార్యకర్త బాబ్జీ కుమార్ కు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ వ్యక్తిగతంగా రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. బాబ్జీ ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వర్గాలను రమేష్ ఆరా తీశారు. బాబ్జీ త్వరగా కోరుకునేలా తగు వైద్య అందించాలని సూచించారు. అంతేకాకుండా ఇటీవల ఆడుకుంటూ నాలాలో పడి ఆదివారం మృతి చెందిన ఫతేనగర్ డివిజన్ కు చెందిన బాలుడు ముజ్మీల్ తల్లిదండ్రులకు వ్యక్తిగతంగా రమేష్ రూ. 10వేల సహాయాన్ని అందించడంతో పాటు జీహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి రూ. 5 లక్షల ప్రభుత్వ సహాయం అందేలా రమేష్ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని దీంతోపాటు తాను సైతం వ్యక్తిగతంగా వారికి నిరంతరం అందుబాటులో ఉండటంతో పాటు వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య, టీపీసీసీ ప్రోటోకాల్ కమిటీ సభ్యుడు సూరజ్ కుమార్ తివారి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిటకోరు కృష్ణ, రమేష్, యూసఫ్, శివ చౌదరి, అయాజ్, రమణ, రజిత, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠాను పట్టుకున్న మీర్పేట్ ఎల్బీనగర్ పోలీసులు

## కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల గసగసాల మాదక ద్రవ్యాలు స్వాధీనం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మధ్యప్రదేశ్ నుండి హైదరాబాద్ కు అక్రమంగా రవాణా చేస్తున్న కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల గసగసాల మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న మీర్పేట్ ఎల్బీనగర్ పోలీసులు. మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్కు అక్రమ రవాణా చేస్తున్న అంతరాష్ట్ర రాకెట్ను మీర్పేట్ పోలీసులతో కలిసి ఎల్బీనగర్ జోన్ ఎస్ఓటి పోలీసులు ఛేదించి నిందితుల నుంచి కోటి 25 లక్షల విలువచేసే 53.5 కిలోల గసగసాల మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నారని ఎల్బీనగర్ క్యాంప్ ఆఫీసులో మీడియా సమావేశంలో తెలిపిన రాచకొండ సీపీ సుధీర్ బాబు. ముగ్గురు అంతర్రాష్ట్ర ముఠాను ఎస్ఓటి పోలీసులు అరెస్టు చేశారు. డ్రగ్స్ సరఫరా చేసిన సేవించిన కఠిన చర్యలు తప్పవని, యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్‌కు బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని కమిషనర్ తెలిపారు.

# ప్రశాంతంగా డబుల్ బెడ్ రూమ్ డిగ్నిటీ హౌసింగ్ అసోసియేషన్ ఎన్నికలు...

## అధ్యక్షునిగా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్ ఎన్నిక ...

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్):** పటాన్ చెరువు నియోజకవర్గం పరిధి 2 బిహెచ్ కె డిగ్నిటీ హౌసింగ్, కొల్లూరు సెక్టార్ 1అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా తెల్లాపూర్ మునిసిపాలిటీ కొల్లూరు ఫేస్ 2, 2 బి హెచ్ కే హౌసింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా అధ్యక్షులుగా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, కోశాధికారిగా అఖిల్ ఎన్నికయ్యారు. అనంతరం ఆంజనేయులు శివకుమార్ లు మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికై ఎల్లవేళలా కృషి చేస్తామని, తమపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, నాగరాజు, లక్ష్మీపతి, రమేష్, గౌస్, రామలింగారెడ్డి, ఎ గంగాధర్, అరుణ్, సాయి, కె ఈ రాణి, ఇబ్రహీం, ప్రవీణ్, ఖలీం, రాజ్ కుమార్, ఫరీద్, అయూబ్ ఖాన్, శ్రీనివాస్, వినయ్ కుమార్, జహంగీర్, జహీర్, నిషా తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశానికి హాజరైన జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు అరుణ తార



**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగాం గ్రామ మైనారిటీ మోర్చ అధ్యక్షులు సద్దాం హుస్సేన్ నూతన గృహప్రవేశ శుభకార్యానికి హాజరైన జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కామారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షురాలు అరుణ తార సోమవారం హాజరై,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాము,జిల్లా ఓబీసీ ఉపాధ్యాక్షులు అశోక్ రాజ్,మండల ప్రధాన కార్యదర్శి గుండా సాయిరెడ్డి,సీనియర్ నాయకులు బెజుగం నర్సింలు,శ్రీశైలం సేట్,ఆగం రెడ్డి,లాల్ సింగ్,మాజీ సర్పంచ్ ఎర్ర దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్






**బిచ్కుంద క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో సోమవారం నిర్వహించిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మున్నూరు కాపులు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తూ ఇతరులకు సాయం చేసే గుణం ఉన్న గొప్ప మనసున్న మున్నూరు కాపులన్నారు. మున్నూరు కాపులు విద్యాపరంగా,రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలని సమాజంలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మామిడ్ల అంజయ్య,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్,ఉగ్గె శ్రీనివాస్,బండివార్ విజయ్,ప్రదీప్,వినోద్,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాజు,కాసుల రోహిత్,జెడ్పీటీసీ రాజు,నాగనాథ్,విజయ్,సోపాన్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.




# ఫతేనగర్ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

## నాలాలో పడి కొట్టుకపోయిన బాలుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి...

## జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు....



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లో సమస్యలపై కమిషనర్ ఇలంబర్తి ని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఫతేనగర్ లో నెలకొని ఉన్న సమస్యలు ఫతేనగర్ ఫ్లైఓవర్, శివాలయం వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి, స్మశాన వాటికకు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ అతి త్వరలో ఫ్లైఓవర్, ఆర్యుబిని ప్రాంతాలను పరిశీలించి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందిరా గాంధీపురంలో నాలాలో కొట్టుకుపోయి చనిపోయిన బాలుని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. దానికి కమిషనర్ చట్ట పరంగా వాళ్లకు నష్టపరిహారం జిహెచ్ఎంసి ద్వారా అందే విధంగా చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ డివిజన్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు వారి వారి డివిజన్ సమస్యలపై కమిషనర్ తో చర్చించారు.

# జీహెచ్ఎంసీ అధికారుల వైఫల్యంతో నాలాలో పడి బాలుడు మృతి...

### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్...



**బాలానగర్, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలంలోని మూసాపేట సర్కిల్ ఫతే నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ పురం నాళాలో పడి కొట్టుకపోయి బాలుడు మృతి చెందిన సంఘనటలు జరగడం బాధాకరమని సీపీఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ ఆవేదన వ్యక్తంచేశారు. జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే బాలుడి నిండు ప్రాణం పోయిందన్నారు. ఇలాంటి సంఘనటలు పునరావృతం కాకుండా జీహెచ్ఎంసి కమిషనర్ చూడాలని హెచ్చరించారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాలుడి మృతదేహం హుస్సేన్ సాగర్ లో లభ్యమవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. సీపీఎం పార్టీ నాళాలను అండర్ డ్రైనేజీలు ఏర్పాట్లు చేయాలని 6సం. ల నుండి పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలకు, జీహెచ్ఎంసి అధికారులకు ఎలాంటి చలనం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

క్రైమ్ మిర్రర్
తెలంగాణ
మంగళవారం
6
17-12-2024

## ఎలాంటి విపత్తులనయినా ఎదుర్కొంటాం

### హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి ప్రకృతి విపత్తులు సంభవించినా ఎదుర్కొనేందుకు పూర్తిగా సన్నద్ధం అవుతున్నట్లు ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు. విజయవాడను బుడమేరు వరదలు ముంచెత్తినప్పుడు ఎన్ఐడీఎమ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలు ద్వారా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని ఆమె చెప్పారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరు లోని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సౌత్ క్యాంపస్‌ను హోంమంత్రి అనిత సందర్శించారు. రాష్ట్రంలో విపత్తు రిస్క్ తగ్గింపుపై మూడ్రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశంపై వివిధ శాఖల అధికారులకు మూడ్రోజులపాటు అవగాహన కల్పించనున్నారు. బుడమేరు వరదలు, హుద్ హుద్ తుపాను, ఇతర విపత్తులను సీఎం చంద్రబాబు సారథ్యంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని హోంమంత్రి అనిత చెప్పారు. సముద్రంలో వేటగాళ్లను అప్రమత్తం చేసే సాంకేతిక పరికరాలను గత వైసీపీ ప్రభుత్వం మూలన పడేసిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా చేయడం ద్వారా మత్స్యకారుల ప్రాణాలకు హాని పొంచి ఉందని అనిత చెప్పారు. రాష్ట్రంలో ఎటువంటి విపత్తు వచ్చినా ఎదుర్కొనేలా సీఎం చంద్రబాబు ఆదేశాలతో అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అనిత అన్నారు. విపత్తు నిధుల గురించి ఎన్డీయే ప్రభుత్వంలో ఏమాత్రం డోకా లేదని ఆమె చెప్పారు. ఎన్ఐడీఎమ్ వంటి సంస్థలు ఇస్తున్న శిక్షణను అన్ని శాఖల అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రమాద అంచనా, ముందస్తు అవగాహన, విపత్తులు సంభవించినప్పుడు స్పందనపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు.

### జై శ్రీరామ్ నినాదాలు చేయడం

# ఎలా నేరపూరిత చర్య?

### మసీదు లోపల నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారు?

### ఫిర్యాదుదారున్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** జై శ్రీరామ్ నినాదాలు చేయడం నేరపూరిత చర్య ఎలా అవుతుందని సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. మసీదు లోపల నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులపై విచారణను కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌ను సమీక్షిస్తూ న్యాయమూర్తులు పంకజ్ మిథాల్, సందీప్ మెహతా ఈ అంశాన్ని లేవనెత్తారు. మసీదు లోపల 'జై శ్రీరామ్' నినాదాలు చేసిన ఇద్దరు వ్యక్తులపై విచారణను రద్దు చేసిన కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. హైదర్ అలీ సిఎం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఒక నిర్దిష్ట మతపరమైన పదబంధాన్ని లేదా పేరును అరుస్తుంటే అది ఎలా నేరం అని బెంచ్ ప్రశ్నించింది. మసీదు లోపలికి వచ్చి నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారని సుప్రీంకోర్టు ఫిర్యాదుదారుని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ ప్రతివాదులను ఎలా గుర్తిస్తారు? అవన్నీ సీసీటీవీలో రికార్డయ్యాయని అంటున్నారు. లోపలికి వచ్చిన వ్యక్తులను ఎవరు గుర్తించారని బెంచ్ ప్రశ్నించింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 లేదా సెక్షన్ 447లోని నిబంధనలను అభియోగాలు తాకడం లేదని హైకోర్టు గుర్తించిందని ధర్మాసనం పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిందని, అయితే సెక్షన్ 447 నేరపూరిత అతిక్రమణకు శిక్షను సూచిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిర్యాదును ప్రస్తావిస్తూ, ఎఫ్ఐఆర్ నేరాల ఎన్‌సైక్లోపీడియా కాదని కామత్ అన్నారు. మసీదులోకి ప్రవేశించిన అసలు వ్యక్తులను మీరు గుర్తించగలిగారా? దీనిపై రాష్ట్ర పోలీసులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని కామత్ అన్నారు. దీనిపై ధర్మాసనం పిటిషన్ కాపీని రాష్ట్రానికి ఇవ్వాలని పిటిషనర్‌ను కోరగా, కేసు తదుపరి విచారణను 2025 జనవరికి వాయిదా వేసింది. అంతకుముందు సెప్టెంబర్ 13న, ఈ కేసులో ఇద్దరు వ్యక్తులపై క్రిమినల్ ప్రొసీడింగ్‌లను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. ఎవరైనా 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేస్తే ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను ఎలా దెబ్బతీస్తారన్నది అర్థం కావడం లేదని కర్ణాటక హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రజా విఘాతం లేదా ఎలాంటి చీలిక ఏర్పడినట్లు ఎలాంటి ఆరోపణలు లేవని వ్యాఖ్యానించింది. ఐపిసి సెక్షన్



506 ప్రకారం నేరపూరిత బెదిరింపు నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎవరో కూడా ఫిర్యాదుదారు చూపలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మసీదులోకి ప్రవేశించి మతపరమైన నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన 2023 సెప్టెంబర్ 24న జరిగింది. పుత్తూరు సర్కిల్‌లోని కడప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మసీదులోకి ప్రవేశించి 'జై శ్రీరామ్' నినాదాలు చేయడంతో బెదిరింపులకు దిగారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఎలాంటి ఆరోపణ చేసిన నేరాలకు సంబంధించిన ఆధారాలు లేకుండా, పిటిషనర్‌లపై విచారణ కొనసాగించడం చట్టపరమైన దుర్వినియోగం అవుతుందని, న్యాయపరమైన అనుచితానికి దారి తీస్తుందని హైకోర్టు నిర్ధారించింది.

## పురిటినొప్పులతో గ్రూప్–2 పరీక్ష

### గర్భిణికి అండగా అధికార యంత్రాంగం

**నాగర్‌కర్నూల్, (క్రైమ్ మిర్రర్):** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పురిటి నొప్పులతోనే ఓ అభ్యర్థి గ్రూప్–2 పరీక్ష రాశారు. బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి నాగర్ కర్నూల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రూప్–2 పరీక్ష రాసేందుకు వెళ్లారు. పరీక్ష రాస్తున్న సమయంలోనే ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. అప్రమత్తమైన పరీక్ష నిర్వహణ సిబ్బంది.. ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అందుకు ఆమె అంగీకరించలేదు. పరీక్ష రాస్తానని చెప్పారు. ఆమె కాన్పు తేదీ ఇవాళే కావడంతో అందరూ కాస్త ఆందోళనకు గురయ్యారు. అయినా, ఆమె పట్టు వదలకుండా పరీక్ష రాస్తానని చెప్పడంతో.. అధికారులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం.. పరీక్ష కేంద్రంలో 108 అత్యవసర వాహనాన్ని అందుబాటులో ఉంచారు. ప్రత్యేక వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆమెకు ఎప్పుడు తీవ్ర నొప్పులు వచ్చినా.. ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అన్నీ సిద్ధంగా ఉంచారు. రేవతి భర్త, ఆమె తల్లి అందుబాటులో ఉన్నారు.

## అసెంబ్లీ జరుగుతున్నప్పుడు విధాన ప్రకటనలా

### భట్టి ప్రకటనలపై కెటిఆర్ అభ్యంతరం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు అసెంబ్లీ ఆవరణలో చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ లాబీ వద్ద చిట్ చాట్ లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు బయట చేయొద్దని తెలిపారు. అసెంబ్లీ సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై బయట మాట్లాడారని తెలిపారు. ఇది ఎంత వరకు సబబు అని స్పీకర్ ను ప్రశ్నించామన్నారు. వారు చేస్తే తప్పుకాదు.. అదేపని మేము చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. ప్లే కార్డులు తేవద్దు అంటున్నారని మండిపడ్డారు. ఫోటోలు తీయొద్దు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే లకు ప్రవేశం లేదు అంటున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు మొత్తం ఇక్కడే తిరిగేవారని కేటీఆర్ గుర్తుచేశారు. 2009–14 వరకు అసెంబ్లీలో తప్పుదోవ పట్టిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద జరుగుతున్న పరాజితం.. ఒడిపోయాన కాంగ్రెస్ అభ్యర్థులను వేదికలపై కూర్చోబెడుతున్నారని మండిపడ్డారుద. దీనిపై చర్య తీసుకోవాలని కోరామన్నారు. లాగచర్ల రైతుల అంశంపై చర్చకు అవకాశం ఇవ్వాలని కోరామని తెలిపారు. అప్పుల విషయంలో తప్పులు చెబుతున్నారని మండిపడ్డారు. ఆర్బీఐ రూ.3 లక్షల 90 వేలా కోట్లు అంటే, ప్రభుత్వమేమో రూ.6 లక్షల 90 వేలా కోట్లు అంటున్నారని , ఇది తప్పన్నారు. దీనిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామన్నారు. ఇది కూడా సభలో చర్చకు అనుమతి ఇవ్వాలని కోరామని చిట్ చాట్ లో కేటీఆర్ వివరించారు.



## గురుకులాలంటేనే కేసీఆర్ గుర్తుకొస్తారు

### సమస్యలపై చర్చించాలంటే పారిపోతున్న కాంగ్రెస్

### కాంగ్రెస్ వద్ద సరైన లెక్కలు కూడా లేవు : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద స్కూళ్లపై సరైన లెక్కలు కూడా లేవని, స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై చర్చించాలని కోరామని, విద్యాలయాలపై తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. కేవలం 10 మంది విద్యార్థులున్న దాదాపు 4 వేల స్కూళ్లు ఉన్నాయని చెప్పారు. 10 మందికి లోపు విద్యార్థులున్న స్కూళ్ల టీచర్లను వేరే చోటికి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 6 వేల స్కూళ్లు మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్‌పాస్ట్ ఇచ్చామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అసెంబ్లీలో బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం పారిపోయిందని అన్నారు. అటు అసెంబ్లీలో.. ఇటు బయట ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదని విమర్శించారు.

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల భేటీ

### తాజా రాజకీయాలపై ఇరునేతల చర్చ



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య ఆసక్తికర భేటీ జరిగింది. ఏపీ సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం దాదాపు అరగంటపాటు సమావేశం అయ్యారు. ఇద్దరూ కలిసి ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సహకార సంఘాల ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు నామినేటెడ్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి జనసేన తరఫున మూడో జాబితాను చంద్రబాబుకు డిప్యూటీ సీఎం అందించినట్లు తెలుస్తోంది. ఇద్దరూ అరగంటపాటు కీలక అంశాలపై చర్చించిన అనంతరం సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లిపోయారు. ఈ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు నేతృత్వంలో 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ప్రారంభమైంది. సమావేశానికి మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అయితే జనసేన నేత కొణిదెల నాగబాబును ఏపీ క్యాబినెట్‌లోకి తీసుకోవడంపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. మంత్రిగా నాగబాబు ప్రమాణ స్వీకారం ముహూర్తంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఇప్పటికే పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు సీఎం చంద్రబాబు ఏపీ క్యాబినెట్‌లో బెర్తు కన్ఫార్మ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రివర్గంలోకి ఎప్పుడు తీసుకోవాలనే అంశంపై తాజాగా ఇద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా ఎన్నిక అయ్యాక మంత్రివర్గంలోకి తీసుకుంటారా లేక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎమ్మెల్సీ పదవి ఇస్తారా అనే అంశంపై ప్రధానంగా చర్చ సాగినట్లు తెలుస్తోంది.

## సజ్జల భార్గవ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

### రెండు వారాలపాటు అరెస్ట్ నుంచి మినహాయింపు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంలో వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడు సజ్జల భార్గవ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. తన పై నమోదైన తొమ్మిది కేసులు కొట్టివేయాలని భార్గవ్ రెడ్డి.. హైకోర్ట్‌ను ఆశ్రయించారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. అలాగే సజ్జల భార్గవకు రెండు వారాల పాటు అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సజ్జల భార్గవ రెడ్డి వైసీపీ సోషల్ మీడియాకు సంబంధించి కంటెంట్ తయారు చేసి ఇవ్వడమే కాకుండా.. రాష్ట్రంలో ఉన్న వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు అందరికీ కూడా కంటెంట్‌ను పంపి.. వాటిని సోషల్ మీడియాలో పెట్టి ప్రతిపక్ష నేతలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆయనపై కేసులు నమోదు అయ్యాయి. దీంతో పాటు పులివెందులలో పోలీసులు అరెస్ట్ చేసిన వర్రా రవీందర్ రెడ్డి కూడా తనకు ఈ కంటెంట్ అంతా కూడా తాడేపల్లి నుంచి వస్తుందని.. సజ్జల భార్గవ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా ఉన్నారని పోలీసుల విచారణలో వర్రా తెలిపారు. ఈ నేపథ్యంలో వర్రా ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కూడా సోషల్ మీడియా కంటెంట్‌ను సజ్జల ఇవ్వడం వల్లే తమపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారని పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో సజ్జలపై రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9 కేసులు నమోదు అయ్యాయి. దీంతో ఈ కేసులన్నింటినీ కొట్టివేయాలని సజ్జల భార్గవ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే సజ్జల భార్గవ రెడ్డి వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. అధికారం

కోల్పోయే వరకు కూడా వైసీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా సజ్జల భార్గవ రెడ్డి వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది కేసులు నమోదు అవగా.. మరికొన్ని కేసులను కూడా సజ్జలపై నమోదు చేసే అవకాశం ఉంది. దీంతో ఈ కేసులను కొట్టివేయాలని సజ్జల హైకోర్టును ఆశ్రయించగా.. కేసు విచారణను రెండు వారాలకు ధర్మాసనం వాయిదా వేసింది. ఈ రెండు వారాల్లోపు పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అప్పటి వరకు భార్గవపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
బిజినెస్
7
మంగళవారం
17-12-2024

# ఈ బైక్ కొనుగోలుపై రూ.45000 డిస్కౌంట్



2024 ముగుస్తోంది. ఈ తరుణంలో చాలా వాహన తయారీ సంస్థలు తమ ఉత్పత్తులపైన డిస్కౌంట్స్ అందిస్తున్నాయి. ఇందులో టూ వీలర్ బ్రాండ్ 'కవాసకి' కూడా ఉంది. ఈ కంపెనీ ఇప్పుడు నింజా 500కొనుగోలుపైన రూ.15,000, నింజా 650 బైక్ కొనుగోలుపై రూ.45,000 తగ్గింపు ప్రకటించింది. ఈ డిస్కౌంట్ డిసెంబర్ 31 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది.కవాసకి నింజా 650 బైకులో 649 సీసీ ప్యారలల్ ట్విన్ ఇంజిన్ ఉంటుంది. ఇది 8000 rpm వద్ద 67 Bhp పవర్, 6700 rpm వద్ద 64 Nm టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇంజిన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్ పొందుతుంది. ఈ బైక్ ఎల్ఈడీ లైట్స్, టీఎఫ్‌టీ డిస్‌ప్లే, ట్రాక్షన్ కంట్రోల్, ఏబీఎస్, స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ వంటి అనేక ఫీచర్స్ ఉన్నాయి.నింజా 650 బైక్ టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్స్, మోనోషాక్ వంటివి పొందుతుంది. బ్రేకింగ్ విషయానికి వస్తే.. ఇది 300 మిమీ డ్యూయల్ ఫ్రంట్, 220 మిమీ రియర్ సింగిల్ డిస్క్ సెటప్ పొందుతుంది. ఈ బైక్ ముందు భాగంలో 120/70, వెనుక 160/60 టైర్లు ఉన్నాయి. ఇవి 17 ఇంచెస్ వీల్స్ పొందుతాయి. కాబట్టి ఇది రైడర్లకు ఉత్తమ రైడింగ్ అనుభూతిని అందిస్తుంది.

# సముద్రగర్భంలో ఢీ అంటే ఢీ

## సబ్‌మెరైన్ కేబుళ్లపై గూగుల్, మెటా భారీ పెట్టుబడులు

### జియో, ఎయిర్‌టెల్‌కు గట్టి సవాలే



అంతర్జాతీయ దిగ్గజాలైన గూగుల్, మెటాలు సముద్ర గర్భ కేబుళ్ల అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నాయి. భారత్‌లో డేటా సెంటర్ విప్లవం నేపథ్యంలో స్థానిక డేటా దిగ్గజాలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, టాటా కమ్యూనికేషన్స్‌లకు ఈ పరిణామం సవాలు విసరనుందని ఒక ఆంగ్ల వార్త పత్రిక తన కథనంలో పేర్కొంది.

**పెట్టుబడులు.. సామర్థ్యం లెక్క ఇదీ..**

2025 తొలి త్రైమాసికం కల్లా ముంబయిలో బ్లూ-రామన్ సబ్‌మెరైన్ కేబుల్ సిస్టమ్‌ను ఆవిష్కరించే పనిలో గూగుల్ ఉన్నట్లు ఆ కథనం పేర్కొంది. 400 మిలియన్ డాలర్ల(దాదాపు రూ.3400 కోట్లు) పెట్టుబడులతో 218 టీబీపీఎస్ సామర్థ్యంతో ఇది రానుంది. ఇందులో ఇటలీకి చెందిన స్పార్కిల్ పెట్టుబడులూ ఉన్నాయి. మరో వైపు మెటా 2 బిలియన్ డాలర్ల సబ్‌మెరైన్ కేబుల్ ప్రాజెక్టుపై పనిచేస్తోంది. 500 టీబీపీఎస్ సామర్థ్యంతో మూడేళ్లలోగా దీనిని పూర్తి చేయనుందని అంచనా. ఈ ప్రాజెక్టు భారత్‌ను వినియోగదారు, ఎంటర్‌ప్రైజ్ ఏఐ మార్కెట్లలో అతిపెద్ద మార్కెట్‌గా నిలుపుతుంది. ఎందుకంటే ప్రారంభంలో 2 బి.డాలర్ల పెట్టుబడులు పెట్టినా.. ప్రాజెక్టు వ్యయం 10 బి.డాలర్ల వరకు చేరొచ్చని అంచనా. ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా 1 గిగావాట్ ఏఐ డేటా సెంటర్‌ను గుజరాత్‌లో ఏర్పాటు చేస్తోంది. చెన్నైలో మరో డేటా సెంటర్‌ను నిర్మిస్తోంది. మెటా ప్రాజెక్టు కూడా గుజరాత్ లేదా చెన్నైలోనే ఏర్పాటు కానుందని సమాచారం.

**దేశీయ సంస్థల సామర్థ్య విస్తరణ**

రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌లు తమ సొంత సబ్‌మెరైన్ కేబుల్ ప్రాజెక్టులైన 2ఆఫ్రికా పెరల్స్, ఇండియాఏషియా-ఎక్స్‌ప్రెస్(ఐఏఎక్స్), ఇండియా-యూరప్-ఎక్స్‌ప్రెస్(ఐఈఎక్స్)ల సామర్థ్యాన్ని 2025 ప్రారంభానికల్లా నాలుగింతలు చేసుకోనున్నాయి. భారత ఆప్టిక్ ఫైబర్ మార్కెట్‌లో ప్రస్తుతం ఎయిర్‌టెల్, టాటా కమ్యూనికేషన్స్‌దే ఆధిపత్యం. రిలయన్స్ జియో కొత్తగా ప్రవేశించినప్పటికీ.. పెరుగుతున్న డేటా గిరాకీకి అనుగుణంగా తన నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది.



# హైదరాబాద్‌లో బోటింగ్ విల్లాలు..

పొద్దున లేవగానే గలగలా పారే నీటి సవ్వడి.. వీకెండ్ వస్తే కుటుంబంతో కలిసి హ్యాపీగా పడవలో షికారు.. వీటి కోసం ఎక్కడో టూరిస్ట్ ప్లేస్‌కు వెళ్లాల్సిందేనని అనుకోకండి. నగర స్థిరాస్తి రంగంలోనే తొలిసారిగా ప్రణీత్ గ్రూప్ నివాస సముదాయంలోనే బోటింగ్ సదుపాయాన్ని కల్పిస్తోంది. నిర్మిస్తున్న గ్రూవ్ పార్క్ లగ్జరీ విల్లా గేటెడ్ కమ్యూనిటీలో బోటింగ్ వసతిని అందుబాటులోకి తీసుకురానుంది. ఈమేరకు ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కంపెనీ డైరెక్టర్ నరేంద్ర కుమార్ కామరాజు తెలిపారు. ప్రాజెక్ట్‌కు మధ్యలో చెరువు ఉండటంతో నివాసితులకు వినూత్నంగా బోటింగ్ సేవలను అందించాలని నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు. 70 ఎకరాల్లో 884 ట్రిపులెక్స్ విల్లాలను నిర్మిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని ఆయన చెప్పారు. 167 నుంచి 350 గజాల్లో వేర్వేరు విస్తీర్ణాలలో స్పానిష్ ఆర్కిటెక్చర్ విల్లాలు ఉన్నాయని, ప్రారంభ ధర రూ.1.70 కోట్లుగా నిర్ణయించామని పేర్కొన్నారు.

# టాప్-5 సంస్థల ఎం-క్యాప్ రూ.1.13 లక్షల కోట్లు వృద్ధి.. భారీగా లబ్ధి పొందిన భారతీ ఎయిర్‌టెల్..!


గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో టాప్-10 సంస్థల్లో ఐదు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,13,117.17 కోట్లు వృద్ధి చెందింది. భారతీ ఎయిర్‌టెల్ భారీగా లబ్ధి పొందగా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ఐసీ నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 623.07 పాయింట్లు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 90.5 పాయింట్లు వృద్ధి చెందాయి.భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.47,836.6 కోట్ల వృద్ధితో రూ.9,57,842.40 కోట్లకు చేరుకున్నది. ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.31,826.97 కోట్లు పెరిగి రూ.8,30,387.10 కోట్లకు చేరుకున్నది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ రూ.11,887.78 కోట్లు పుంజుకుని రూ.14,31,158.06 కోట్ల వద్ద స్థిర పడింది. ఐసీఐసీఐ బ్యాంకు ఎం-క్యాప్ రూ.11,760.8 కోట్ల లబ్ధితో 9,49,306.37 కోట్లకు చేరింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ.9,805.02 కోట్లు పుంజుకుని రూ.16,18,587.63 కోట్లకు చేరుకున్నది.మరోవైపు, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.52,031.98 కోట్ల పతనంతో రూ.17,23,144.70 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.32,067.73 కోట్ల నష్టంతో రూ.5,89,869.29 కోట్ల వద్ద ముగిసింది. హిందుస్థాన్ యూనీ లివర్ ఎం-క్యాప్ రూ.22,250.63 కోట్లు పతనమై రూ.5,61,423.08 కోట్లకు చేరుకున్నది. ఎస్బీఐ ఎం-క్యాప్ రూ.2,052.66 కోట్లు, ఐటీసీ ఎం-క్యాప్ రూ.1,376.19 కోట్లు కోల్పోయాయి. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎల్ఐసీ, హిందుస్థాన్ యూనీ లివర్, ఎస్బీఐ, ఐటీసీ నిలిచాయి.

# ఈపీఎఫ్ క్లయిమ్ సెటిల్‌మెంట్‌లో మారిన నిబంధనలు..



ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ)ఖాతాదారులకు శుభవార్త. ఖాతాదారులు ఈపీఎఫ్ క్లెయిమ్ సెటిల్ చేసుకునే మొత్తం నగదుపై వడ్డీ. ఈపీఎఫ్ క్లెయిమ్ సెటిల్ చేసుకునే సమయంపై ఈపీఎఫ్ఓ కీలక ప్రకటన చేసింది.కేంద్ర కార్మిక , ఉపాధి మంత్రిత్వ శాఖ నేతృత్వంలో ఈపీఎఫ్ఓ కార్యకలాపాలు నిర్వహించే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ (సీబీటీ) పాలక మండలి సమావేశం ఈ ఏడాది నవంబర్ 30న సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈపీఎఫ్ఓ సభ్యులకు లబ్ది చేకూరేలా కొత్త నిబంధనను అమల్లోకి తేనున్నట్లు వెల్లడించింది. ఈ కొత్త నిబంధనతో ఈపీఎఫ్ఓ అధిక మొత్తంలో వడ్డీతో పాటు క్లెయిమ్ సెటిల్‌మెంట్ వేగవంతం చేసుకోవచ్చని సూచించింది. ఈపీఎఫ్ఓలో కొత్త నిబంధనలు ఈపీఎఫ్ఓ ప్రకటన ప్రకారం.. సీబీటీ ఈపీఎఫ్ స్కీమ్ 1952లోని పేరా 60(2)(బి)లోని నిబంధనలను సవరణకు ఆమోదించింది. దీంతో ఈపీఎఫ్ఓ ఖాతాదారులు తమ పీఎఫ్ క్లెయిమ్ సెటిల్ అయ్యిందో ఆ తేదీ వరకు వడ్డీని పొందవచ్చు. ఉదాహరణకు..ఓ సంస్థలో పనిచేస్తున్న సురేష్ అనే వ్యక్తి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన రెండు నెలల తర్వాత, అంటే డిసెంబర్ నెలలో తన పీఎఫ్ క్లెయిమ్ సెటిల్ చేసుకున్నారు. పీఎఫ్ క్లెయిమ్ సెటిల్ చేసిన మొత్తం డిసెంబర్ 20న అకౌంట్‌లో జమ అయ్యిందని మెసేజ్ వచ్చింది. అయితే, ఆ క్లెయిమ్ సెటిల్ చేసిన మొత్తంపై ఈపీఎఫ్ అందించే 8.25 శాతం వడ్డీ పొందడం సాధ్యం కాదు. నవంబర్ నెల వరకు మాత్రమే సెటిల్‌మెంట్‌పై వడ్డీ వర్తిస్తుందని, డిసెంబర్ 1 నుండి 20 వరకు ఈపీఎఫ్ సెటిల్‌పై వడ్డీ కోల్పోయే పరిస్థితి ఉంది.కానీ ఇప్పుడు ఈపీఎఫ్ఓ తాజా మార్పుల ద్వారా, ఆ 20 రోజుల వడ్డీ కూడా సురేష్ అందుకోగలుగుతారు. దీని ద్వారా సురేష్ వంటి ఈపీఎఫ్ ఖాతాదారులకు ఊరట లభించింది. దీంతో పాటు ఓ ఉద్యోగి తన సంస్థకు రాజీనామా చేసిన రెండు నెలల తర్వాత మూడో నెలలో 24వ తేదీకి లోపు ఈపీఎఫ్ఓ క్లెయిమ్ సెటిల్‌మెంట్ చేసుకోవాలి. ఆ తర్వాత క్లెయిమ్ ప్రాసెస్ జరగదు. 25వ తేదీ నుంచి నెల చివరి వరకు వడ్డీ నష్టపోవడం, అలాగే క్లెయిమ్ సెటిల్ చేసుకోవడానికి ఎక్కువ సమయం పట్టేది. అయితే, ఇప్పుడు 25వ తేదీ తర్వాత కూడా క్లెయిమ్ సెటిల్ ప్రాసెస్ జరిగేలా ఈపీఎఫ్ఓ నిర్ణయం తీసుకుంది.

# వాట్సాప్ హ్యాకింగ్: ఈ టిప్స్ పాటిస్తే మీరు సేఫ్



స్మార్ట్‌ఫోన్ వినియోగిస్తున్న ప్రతి ఒక్కరూ వాట్సాప్ ఉపయోగిస్తుంటారు. అయితే.. సైబర్ మోసగాళ్ల ఆగడాలు మితిమీరుతున్న తరుణంలో ఆన్‌లైన్ స్కామ్‌లు పెరిగిపోతున్నాయి. వాట్సాప్ ద్వారా కూడా ప్రజలను మోసాలు చేస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. కాబట్టి దీనిని దృష్టిలో ఉంచుకుని.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (%ఆఓ%) కొన్ని సూచనలు జారీ చేసింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**టూ స్టెప్ వెరిఫికేషన్ ఆన్ చేసుకోవాలి**

వాట్సాప్ అకౌంట్ సురక్షితంగా ఉండాలంటే.. టూ స్టెప్ వెరిఫికేషన్ ఆన్ చేయడం ఉత్తమం. దీని కోసం ముందుగా వాట్సాప్ ఖాతా ఓపెన్ చేసి.. అందులో టూ స్టెప్ వెరిఫికేషన్ ఆన్ చేసుకోవాలి. దీని కోసం ప్రత్యేకంగా ఒక పిన్ కూడా సెట్ చేసుకోవాలి. ఇలా చేసుకోవడం వల్ల మీ ఖాతాను ఎవరూ హ్యాక్ చేసే అవకాశం లేదు.

**వాట్సాప్ అప్డేట్ చేసుకోవాలి**

వాట్సాప్ ఖాతాను అప్డేట్ చేసుకుంటూ ఉండాలి. ఎందుకంటే మెటా ఎప్పటికప్పుడు ఫీచర్స్ అప్డేట్ చేస్తూ ఉంటుంది. ఇది మీ భద్రతను పెంచడంలో సహాయపడుతుంది. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన మరో విషయం ఏమిటంటే.. యాప్ అప్డేట్ పేరుతో వచ్చే సందేశాల విషయంలో కూడా యూజర్లు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే యాప్ అప్డేట్ పేరుతో ఫేక్ మెసేజ్‌లు వస్తుంటాయి.

**తెలియని కాల్స్ స్వీకరించకండి**

తెలియని నెంబర్ల నుంచి వచ్చే కాల్స్ (ఆడియో %ఓ% వీడియో) స్వీకరించకపోవడం ఉత్తమం. కొంతమంది డిజిటల్ అరెస్ట్ పేరుతో చాలా మోసాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాళ్ళు వాట్సాప్ కాల్స్ ఉపయోగించే ప్రజలను మోసం చేస్తుంటారు. కాబట్టి తెలియని కాల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని డాట్ (%ఆఓ%) హెచ్చరిస్తోంది.

**వైఫై నెట్‌వర్క్‌లకు దూరంగా ఉండండి**

పబ్లిక్ వైఫై నెట్‌వర్క్‌లు.. అంత సురక్షితమైనవి కాదు. కాబట్టి హ్యాకర్లు ఎక్కువగా ఇలాంటి నెట్‌వర్క్‌లను ఉపయోగించి హ్యాక్ చేస్తుంటారు. కాబట్టి వీలైనంత వరకు పబ్లిక్ వైఫై ఉపయోగించడాన్ని తగ్గించాలి. తప్పనిసరిగా ప్రైవేట్ నెట్‌వర్క్‌ను ఉపయోగించాలి. అప్పుడే మీ డేటా సేఫ్‌గా ఉంటుంది.

**స్ట్రాంగ్ పాస్‌వర్డ్ ఉపయోగించండి**

మీ ఫోన్‌లో డేటా భద్రంగా ఉండాలంటే స్ట్రాంగ్ పాస్‌వర్డ్ ఉపయోగించాలి. సింపుల్ పాస్‌వర్డ్‌లను సెట్ చేసుకుంటే.. హ్యాకర్లు సులభంగా మొబైల్స్ హ్యాక్ చేసే అవకాశం ఉంటుంది. బయోమెట్రిక్ లేదా ఫేస్ ఐడెంటిటీ వంటివి సెట్ చేసుకోవడం కూడా ఉత్తమం. 123456 లేదా %ఖఎఎఏఖఓ% వంటివి సెట్ చేయడం పూర్తిగా మానేయాలి.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## రోహిత్ నా సోదరుడు.. మరింత ఎనర్జీతో ఆడాలి: హేడన్



బ్రిస్బేన్ వేదికగా జరుగుతన్న మూడో టెస్టులో టీమిండియా దారుణ ప్రదర్శన కనబరిచింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ కేవలం 51 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ ఇంకా 394 పరుగులు వెనకబడి ఉంది. ప్రస్తుతం క్రీజులో కేఎల్ రాహుల్(33), రోహిత్ శర్మ (0)ఉన్నారు. నాలుగో రోజు ఆటలో భారత్ భవితవ్యం వీరిద్దరిపైనే ఆధారపడి ఉంది. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మను ఉద్దేశించి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మాథ్యూ హేడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నాలుగో రోజు ఆటలో రోహిత్ తనదైన స్టైల్లో దూకుడుగా బ్యాటింగ్ చేయాలని హేడెన్ సూచించాడు. కాగా అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్టులో మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యాడు."రోహిత్ శర్మ ఫార్మాట్ ఏదైనా స్వేచ్ఛగా ఆడుతూ పరుగులు సాధిస్తాడు. వన్డే క్రికెట్‌లో రెండు డబుల్ సెంచరీలు, పొట్టి ఫార్మాట్‌లలో అతడు రికార్డులే అందుకు నిదర్శనం. కానీ ఇప్పుడు అతడు ఏంటో మళ్లీ నిరూపించుకోవాల్సిన సమయం వచ్చింది. బ్రిస్బేన్‌లో రోహిత్ తన కోసమైనా ఫుల్ ఎఫెక్ట్‌తో ఆడాలి. అతడు కొన్ని రోజుల విరామం తర్వాత అడిలైడ్‌లో ఆడాడు. బహుశా అందుకే రోహిత్ కాస్త నిదానంగా ఆడాడు. నేనే అతడితో పాటు క్రీజులో ఉండి ఉంటే, డిఫెన్స్ ఆడటం ఇష్టం లేదని చెప్పేవాడిని. రోహిత్ తన స్టైల్లో దూకుడుగా ఆడాలి. అతడు పోరాటానికి సిద్ధంగా ఉన్నాడు. శక్తి, బాగా ఆడాలనే సంకల్పం అతడిని ముందుకు నడిపిస్తాయి. రోహిత్ నా సోదరుడు.. గొప్ప సంకల్పం, పూర్తి ఎనర్జీతో ఆడాలని కోరుకుంటున్నాను" అని హేడన్ స్టార్ స్పోర్ట్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

# భారత్ ఎదురీత



## తొలి ఇన్నింగ్స్ 51/4

## బుమ్రా ఆరు వికెట్లతో అదుర్స్

## ఆసీస్ తొలి ఇన్నింగ్స్ 445 ఆలౌట్

బ్రిస్బేన్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ(బీజీటీ) సిరీస్‌లో కీలమైన మూడో టెస్టులో ఆస్ట్రేలియా, భారత్ ఆసక్తికర పోరును వరుణుడు నీడలా వెంటాడుతున్నాడు. మూడో రోజు సోమవారం పలుమార్లు వర్షం అంతరాయం కల్గించడంతో పూర్తి ఆట సాధ్యపడలేదు. వర్షాభావ పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకున్న ఆస్ట్రేలియా..భారత్‌పై ఒత్తిడి అంతకంతకు పెంచేందుకు ప్రయత్నించింది. పలుమార్ల అంతరాయం తర్వాత ఆట ముగిసే సరికి టీమ్‌ఇండియా 4 వికెట్ల నష్టానికి 51 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(33 నాటౌట్), కెప్టెన్ రోహిత్‌శర్మ(0 నాటౌట్) క్రీజులో ఉన్నారు. యశస్వి జైస్వాల్(4), గిల్(1), కోహ్లీ(3), పంత్(9) ఘోరంగా విఫలమయ్యారు. స్టార్క్(2/25) రెండు వికెట్లతో రాణించగా, కమిన్స్(1/7), హాజిల్‌వుడ్(1/17) ఒక్కో వికెట్ తీశారు. చేతిలో 6 వికెట్లు ఉన్న టీమ్‌ఇండియా ప్రస్తుతం 394 పరుగుల వెనుకంజలో కొనసాగుతున్నది. ఈ మ్యాచ్‌లో కనీసం 246 పరుగులు చేస్తే తప్పా..భారత్ ఫాలోఆన్ తప్పించుకోలేదు. అంతకుముందు ఓవర్‌నైట్‌స్కోరు 405/7తో తొలి ఇన్నింగ్స్‌కు దిగిన ఆసీస్ 445 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్ అలెక్స్ క్యారీ(70) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. బుమ్రా(6/76) ఆరు వికెట్లతో విజృంభించగా, సిరాజ్‌కు రెండు ఆకాశ్‌దీప్, నితీశ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఈ సిరీస్‌లో ఆరు వికెట్ల ప్రదర్శన కనబర్చడం బుమ్రాకు ఇది రెండోసారి. ఈ క్రమంలో ఆసీస్ గడ్డపై 50 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు.

**బ్యాటింగ్ ధమాల్:**

గబ్బా పిచ్‌పై ఆసీస్ బ్యాటర్లు పోరాట పటిమ కనబర్చిన చోట భారత బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. ఆసీస్ పేస్ త్రయం స్టార్క్, హాజిల్‌వుడ్, కమిన్స్ పదునైన పేస్ ధాటికి టీమ్‌ఇండియా 44 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. స్టార్క్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ రెండో బంతికి జైస్వాల్..మార్ష్‌కు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత మూడో ఓవర్‌లో స్టార్క్ ఔట్‌సైడ్ ఆఫ్‌సైడ్ బంతిని ఆడిన గిల్..మార్ష్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు.భారీ ఆశలు పెట్టుకున్న కోహ్లీ మరోమారు ఉసూరుమనిపించాడు. హాజిల్‌వుడ్ ఊరించే బంతిని డ్రైవ్ ఆడబోయిన కోహ్లీ.. కీపర్ క్యారీకి క్యాచ్ ఇచ్చి నిరాశగా వెనుదిరిగాడు. పలుమార్లు వర్షం అంతరాయంతో ఏకాగ్రత దెబ్బతిన్న పంత్..కమిన్స్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అంతోఇంతో రాహుల్ మినహా ఎవరూ చెప్పుకోదగ్గ ఆటతీరు కనబర్చలేదు.

సంక్షిప్త స్కోర్లు


ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 445 ఆలౌట్(హెడ్ 152, స్మిత్ 101, బుమ్రా 6/76, సిరాజ్ 2/97),

భారత్ తొలి ఇన్నింగ్స్: 51/4(రాహుల్ 33 నాటౌట్, పంత్ 9, స్టార్క్ 2/25, కమిన్స్ 1/7)


## రోహిత్ నా సోదరుడు.. మరింత ఎనర్జీతో ఆడాలి: హేడన్

బ్రిస్బేన్ వేదికగా జరుగుతన్న మూడో టెస్టులో టీమిండియా దారుణ ప్రదర్శన కనబరిచింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ కేవలం 51 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ ఇంకా 394 పరుగులు వెనకబడి ఉంది. ప్రస్తుతం క్రీజులో కేఎల్ రాహుల్(33), రోహిత్ శర్మ (0)ఉన్నారు. నాలుగో రోజు ఆటలో భారత్ భవితవ్యం వీరిద్దరిపైనే ఆధారపడి ఉంది.ఈ నేపథ్యంలో రోహిత్ శర్మను ఉద్దేశించి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మాథ్యూ హేడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నాలుగో రోజు ఆటలో రోహిత్ తనదైన స్టైల్లో దూకుడుగా బ్యాటింగ్ చేయాలని హేడెన్ సూచించాడు. కాగా అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్టులో మాత్రం దారుణంగా విఫలమయ్యాడు.



# విలియమ్సన్ సెంచరీ

హామిల్టన్(న్యూజిలాండ్): ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టుపై న్యూజిలాండ్ మరింత పట్టు బిగించింది. ఓవర్‌నైట్ స్కోరు 136/3తో మూడో రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన కివీస్ 453 పరుగులకు ఆలౌటైంది. స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్(156) సెంచరీతో కదంతొక్కగా, మిచెల్(60) ఆకట్టుకున్నాడు.

విజేత ఉస్మానియా ఆల్‌ఇండియా మహిళల ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ టోర్నీలో ఉస్మానియా యూనివర్సిటీ జట్టు టైటిల్‌తో మెరిసింది. సోమవారం మణిపాల్ యూనివర్సిటీ వేదికగా జరిగిన ఫైనల్లో ఓయూ 2-1తో మద్రాస్ యూనివర్సిటీపై విజయం సాధించింది.

# విజేత ఉస్మానియా

## ఆల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటీ



హైదరాబాద్: ఆల్‌ఇండియా మహిళల ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ టోర్నీలో ఉస్మానియా యూనివర్సిటీ జట్టు టైటిల్‌తో మెరిసింది. సోమవారం మణిపాల్ యూనివర్సిటీ వేదికగా జరిగిన ఫైనల్లో ఓయూ 2-1తో మద్రాస్ యూనివర్సిటీపై విజయం సాధించింది. తొలుత జరిగిన సింగిల్స్‌లో శ్రీమన్యరెడ్డి 6-2, 0-6, 3-6తో లక్ష్మిప్రభ చేతిలో ఓడింది.మరో సింగిల్స్‌లో సామా చెవికారెడ్డి 6-2, 6-4తో అభిజ్ఞపై గెలిచింది. డబుల్స్‌లో ఓయూ ద్వయం సౌమ్య, చెవికారెడ్డి 12-10, 6-2తో లక్ష్మి ప్రభ, అనన్యపై గెలిచి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఇటీవల జరిగిన సౌత్‌జోన్ టోర్నీతో పాటు ఆల్‌ఇండియా టోర్నీలో ఓయూ ప్లేయర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు.




# ఒడిశా రన్నరప్ తరుణ్

హైదరాబాద్: భువనేశ్వర్ వేదికగా జరిగిన ఒడిశా మాస్టర్స్ సూపర్-100 టోర్నీలో తెలంగాణ యువ షట్లర్ మన్నెపల్లి తరుణ్ రన్నరప్‌గా నిలిచాడు.సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో తరుణ్ 18-21, 16-21 తేడాతో రిత్విక్ సంజీవి చేతిలో ఓటమిపాలయ్యాడు.




## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

### లోక్‌సభలో ఆందోళన వ్యక్తంచేసిన ప్రియాంక

### తక్షణ చర్యలకు ప్రభుత్వానికి డిమాండ్

**న్యూఢిల్లీ,, (క్రైమ్ మిర్రర్):** బంగ్లాదేశ్ ఘటనలపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశంలో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న ఘటనలపై లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని కోరారు. 'బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందూ, క్రిస్టియన్‌లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలని అన్నారు. విజయ దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్‌సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్థాన్ పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దారని కొనియాడారు. ఇకపోతే ప్రియాంకా బ్యాగ్ అందరి దృష్టిని ఆకర్షించింది. దానిపై 'పాలస్తీనా' అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే.. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి.దీనిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ.. దాడులను నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు.

## ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

### భోగివరకు ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు

**తిరుమల,, (క్రైమ్ మిర్రర్):** ఆలయాల్లో ధనుర్మాసం ప్రారంబం అయ్యింది. ప్రతిరోజూ వైష్ణవాలయాల్లో గోదాదేవి పాశురాలు పఠిస్తారు. వణికిస్తున్న చలిలో ప్రజలంతా ఉదయాన్నే లేచి తలస్నానమాచరించి ధనుర్మాస పూజలు ప్రారంభించారు. వైష్ణవాలయాల్లో పాశురాలు జపించి గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం భోగి పండగ వరకు ఉంటుంది. రోజూ గోదాదేవికి భక్తులు పూజలు చేస్తారు. ఆఖరి రోజున అంటే భోగి పండగ నాడు గోదాశ్రీరంగనాథుల కల్యాణం నిర్వహించి పూజను ముగిస్తారు. మధ్యలో వచ్చే ముక్కోటి ఏకాదశి నాడు ఉపవాస దీక్షలు చేస్తారు. అది ఈసారి డిసెంబర్ 26న వచ్చింది.సంక్రాంతి వేడుకలు ప్రారంభానికి సూచికగా ధనుర్మాసనం ప్రారంభం రోజునే నెల గంట మోగుతుంది. ఇవాల్టి నుంచే గ్రామాల్లో హరిదాసుల కీర్తనలు వినిపిస్తాయి. డూడూ బసవన్న విన్యాసాలు కనిపిస్తాయి. ఇంటి ముంగిట రంగవల్లులు దర్శనమిస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే వరకు కాలాన్ని ధనుర్మాసంగా చెబుతారు. ఈ టైంలో సూర్యుడు ధనుస్సులోకి ప్రవేశిస్తాడు దాన్ని సూచించేలా ఆలయాల్లో గంటను మోగిస్తారు. దీన్నే నెల గంట అంటారు. అప్పటి నుంచి ప్రతి రోజూ వైష్ణవ ఆలయాల్లో వేకువ జామున 4గంటల నుంచి పూజలు చేస్తారు. తిరుమలలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. యాదగిరిగుట్ట ఆలయంలో ఉదయం నుంచి 30 రోజుల పాటు ఉదయం 5 గంటలకు తిరుప్పావై నిర్వహిస్తారు. జనవరి 13న గోదా కళ్యాణం, 14 న ఒడిబియ్యం కార్యక్రమంతో జరగుతుంది. తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏడాది పొడవునా సుప్రభాత సేవను తెల్లవారుజామున సమర్పించినప్పటికీ ఈ నెల రోజుల పాటు మాత్రం సుప్రభాతం కాకుండా తిరుప్పావై పారాయణం చేస్తారు. తనను తాను ద్వాపర యుగానికి చెందిన శ్రీదేవి చిన్న విగ్రహం పక్కనే ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి వక్షస్థలంపై ధనుర్మాసం చివరి వరకు బంగారు చిలుకను అలంకరిస్తారు. తిరుప్పావై పూర్తిగా ఏకాంతంగా పఠిస్తారు. ధనుర్మాస సమయంలో భగవంతుడికి సహస్ర నామార్చన కోసం పవిత్రమైన తులసికి బదులుగా బిల్వ ఆకులను ఉపయోగిస్తారు. పవిత్ర ధనుర్మాసాన్ని జనవరి 13వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 232 కేంద్రాల్లో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసింది. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేశారు. భాగవతం దశమ స్కందంలో చెప్పినట్టు 12 మంది ఆళ్వారులలో ఒకరైన శ్రీ గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు.

## వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒటేయొద్దు : ఢిల్లీ సీఎం అతిషి



**న్యూఢిల్లీ, , (క్రైమ్ మిర్రర్):** వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దని అక్కడి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అతిషి.. సల్వార్ కమీజ్, శాలువా, రూ.500 మీ ఐదేళ్ల అవసరాలను తీర్చలేవని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడు బీజేపీ ఇచ్చే వాటి కోసం ఆశపడొద్దని అతిషి సూచించారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆలోచనల నుంచి వచ్చిన ఉచిత కరెంట్, ఉచిత తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లలో ఉచిత వైద్యం లాంటి మీ ఐదేళ్ల అవసరాలను తీర్చగలుగుతాయని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం పనిచేసే నాయకుడు అర్వింద్ కేజ్రీవాల్ ఒక్కరేనని అతిషి అన్నారు. కాబట్టి పేదలు బీజేపీ నాయకులతో చాలా జాగ్రత్తగా ఉండాలని అతిషి చెప్పారు. ఎందుకంటే బీజేపీ నాయకులు అభివృద్ధి పేరుతో పేదల ఆవాసాలను ధ్వంసం చేస్తారని, పేదల ఓట్లను తొలగిస్తారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ నేతలు ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెడుతున్నారు.

## వయోట్‌ను అతలాకుతలం చేసిన తుపాను

### 300మందికి పైగా గాయాలు



**న్యూఢిల్లీ, , (క్రైమ్ మిర్రర్):** హిందూ మహాసముద్ర ద్వీపసమూహమైన మయోట్‌ను అత్యంత శక్తిమంతమైన తుపాను అతలాకుతలం చేసింది. ఈ తుపాను ధాటికి వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని స్థానిక మీడియా అంచనా వేసింది. ఆగ్నేయా హిందూ మహాసముద్రంలో ఏర్పడిన చిడో తుపాను గత రాత్రి మయోట్‌ను తాకింది. ఆ సమయంలో గంటలకు 200 కిమీ కంటే ఎక్కువ వేగంతో గాలులు వీచాయి. ఈ గాలుల ధాటికి ఇళ్లు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ భారీ తుపాను ధాటికి భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్య అసాధారణ రీతిలో ఉంటుందని స్థానిక అధికారులు పేర్కొంటున్నారు. వందలు, వేల సంఖ్యలో ప్రజలు మరణించి ఉంటారని ఫ్రాన్స్ అంతర్గత మంత్రిత్వ శాఖ తెలిపింది. 'బాధితులను లెక్కించడం కష్టం. మృతుల సంఖ్య కచ్చితంగా వందల్లోనే ఉంటుదని భావిస్తున్నాం. బహుశా వేలల్లో కూడా ఉండొచ్చు' అని పేర్కొంది. కాగా గత 90 ఏళ్లలో ఇంత బీభత్సమైన తుపాను చూడలేదని స్థానిక అధికారులు చెబుతున్నారు.

# పోలవరంపై చంద్రబాబు అబద్ధాలు

### మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

**గుంటూరు,, (క్రైమ్ మిర్రర్):** పోలవరం ప్రాజెక్టు విషయంలో మరోసారి కూటమి సర్కార్.. వైసీపీ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది.. పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన నేపథ్యంలో.. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు కౌంటర్ ఎటాక్‌కు దిగారు.. పోలవరం పర్యటన తర్వాత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయి.. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు, అనేక అబద్దాలు చెబుతున్నారు.. అసలు పోలవరాన్ని ప్రారంభించింది కట్టాలనుకున్నది దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని.. కానీ, పోలవరాన్ని తానే కడుతున్నట్లుగా చంద్రబాబు కథలు చెబుతున్నారు.. కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్టుని, బతిమిలాడి మేం కడతామని చెప్పి తీసుకున్నారు? ఇది చారిత్రాత్మక తప్పిదం అంటూ ఫైర్ అయ్యారు.. స్పిల్ వే గేట్లు కూడా అమర్చామని అబద్ధం చెపుతున్నారు.. ఈ అబద్దాలు వింటే ప్రజలు నవ్విపోతారు.. స్పిల్ వే పూర్తి చేసింది వైసీపీ, స్పిల్ వే గేట్లు పెట్టింది వైసీపీ.. ఒక రేకు తీసుకువచ్చి అక్కడ పెడితే, స్పిల్ వే గేట్లు అమర్చినట్లు కాదు అని హితవు చెప్పారు అంబటి రాంబాబు.. వైసీపీ చేసిన పనిని, మీరు చేసినట్లుగా చెబుతున్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంతర్జాతీయ సైంటిస్టుల బృందం వచ్చింది.. 2014 ? 19 మధ్య



పోలవరం కట్టడంలో తప్పులు జరిగాయని, అంతర్జాతీయ నిపుణుల కమిటీ తేల్చిందన్నారు. అసలు, డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణాలేంటి..? కాపర్ డ్యామ్‌లు కట్టకుండా, డయాఫ్రంవాల్ కట్టడం చారిత్రాత్మక తప్పిదం అన్నారు. మీరు చేసిన తప్పిదం వల్లే మళ్లీ 900 కోట్లతో డయాఫ్రం వాల్ కట్టాల్సి వస్తుంది.. దీనికి బాధ్యుడు చంద్రబాబు అని వ్యాఖ్యానించారు.. అయితే, పచ్చి అబద్ధాలు ఆడే ప్రయత్నం చంద్రబాబు చేశారని దుయ్యబట్టారు.. టీడీపీ, చంద్రబాబు అసమర్థత, అవగాహన రాహిత్యం వల్లే పోలవరం ప్రాజెక్టు దెబ్బతిందన్న ఆయన.. నదిని డైవర్ట్ చేయకుండా ఏ దేశంలో నైనా ప్రాజెక్టులు కడతారా..? అని నిలదీశారు.. వేరే దేశాల్లో అయితే ఇలాంటి తప్పులకు ఉరి శిక్షలు వేస్తారు అని హెచ్చరించారు అంబటి రాంబాబు. గతంలో పోలవరంలో అవినీతి జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీయే చెప్పారని వ్యాఖ్యానించారు అంబటి.. పోలవరాన్ని ఏటీఎం కింద వాడుకుంటున్నారని చంద్రబాబుపై మోడీ ఆరోపించారు? పోలవరానికి నిధులు తెస్తుంటే, పొత్తుల పేరుతో వచ్చే నిధులుకు అడ్డం పడ్డారు.. కరోనా నేపథ్యంలో మూడు సంవత్సరాలు కూలీలు దొరకకపోయినా, ప్రత్యామ్నాయ మార్గాలలో, నదిని డైవర్ట్ చేసి ,స్పిల్ వే పూర్తి చేసిన ఘనత వైసీపీదే అన్నారు. చంద్రబాబు పోలవరాన్ని 2027కి పూర్తి చేస్తామని చెప్తున్నారు.. 2018 పూర్తి చేస్తామన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయి..? అన్ని ÷ర్ అయ్యారు.. కేంద్రం మొదటి దశకు 12 వేల కోట్ల రూపాయలు విడుదల చేసింది.. ఆ నిధుల విడుదల వెనక ఓ కుట్ర ఉంది.. 41.15 కు మాత్రమే ఈ ప్రాజెక్టును పరిమితం చేయడానికి చంద్రబాబు ఒప్పందం కుదుర్చుకున్నారు.. రెండవ దశ నిర్మాణాలు ఉండవు.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఎగ్గొట్టడానికి జరుగుతున్న కుట్ర ఇది అంటూ సంచలన ఆరోపణల చేశారు.. నిమ్మల రామానాయుడు పచ్చ చొక్కా వేసుకొని పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు.. చంద్రబాబు 100 అబద్దాలు ఆడితే, నిమ్మల రామానాయుడు, 102 అబద్దాలు ఆడుతున్నాడు.. ఇలాంటి అబద్దాలు ఆడితే ప్రయోజనం లేదన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

## రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న చర్యలేవీ

### నెహ్రూను విమర్శించడం ఎంతవరకు సబబు

### రాజ్యసభలో చర్చలో ఏకిపారేసిన మల్లిఖార్జున ఖర్గే



**న్యూఢిల్లీ,, (క్రైమ్ మిర్రర్):** రాజ్యసభలో రాజ్యాంగంపై వాడీవేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. నిర్మలా సీతారామన్ జేఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావొచ్చు గానీ.. ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు.'భాజపా విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. భాజపా పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను భాజపా కించపరుస్తోంది. దేశం కోసం భాజపా ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి భాజపా అనుకూలమా? వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి భాజపాకు ఆసక్తిలేదు అంటూ విమర్శలు చేశారు.. జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించని వారు.. రాజ్యాంగంపై మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కొవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది. రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి' అన్నారు. 'మనుస్మృతి ఆధారంగా లేదని రాజ్యాంగాన్ని ఆరెస్సెస్ వ్యతిరేకించింది. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను వారు అంగీకరించలేదు. 2002 జనవరి 26న తొలిసారి ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎగురవేయాల్సిన తప్పనిపరిస్థితి ఎదురైంది. ప్రధాని నరేంద్ర మోదీ అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలకు రూ.15లక్షలు చొప్పున వేస్తానని అవాస్తవాలు చెప్పారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేశారు? 1971లో పాకిస్థాన్‌ను భారత్ ఓడించి తూర్పుపాకిస్థాన్‌కు (నేటి బంగ్లాదేశ్) విముక్తి కల్పించిన రోజు (డిసెంబర్ 16న)ను విజయ్ దివస్‌గా చేసుకొంటున్నాం. బంగ్లాదేశ్‌లో మైనార్టీలను ఆదుకోవడంలో ఇందిరా గాంధీని భాజపా నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి' అని సూచించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో చర్చ మొదలయ్యింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే సోమవారం సభలో ప్రసంగిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'అమిత్ షా పెద్ద వాషింగ్ మిషన్ కొన్నాడు. ఆ మెషిన్‌లోకి ఎవరెళ్లినా.. వారు పరిశుద్ధులై బయటకొస్తారు' అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షపార్టీ నేతలపై ఈడి దాడులతో కేంద్రం అవినీతిపరులుగా ముద్ర వేస్తోంది. ఆ సమయంలో వారు బిజెపిలోకి చేరుతున్నారు. వీరలా బిజెపిలోకి చేరగానే.. అవినీతిపరులు కాస్తా.. నీతిపరులైపోతున్నారన్న అర్థం వచ్చేలా సభలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఏదైనా రాష్ట్రం లేదా ప్రాంతంలో మీకు వ్యతిరేకంగా ఓటు వేస్తే? వ్యతిరేకంగా మీరు ప్రతీకారం తీర్చుకోకూడదు' అని ఖర్గే హితవు పలికారు. కాగా, ఎగువ సభలో మణిపూర్ సంక్షోభం అంశాన్ని ఖర్గే లేవనెత్తారు. ప్రధాని మోడీ ఎన్నికలు ఎక్కడుంటే అక్కడికి వెళ్తారు. కానీ ఆయన ఇంతవరకు మణిపూర్ వెళ్లలేదు. అక్కడికెళ్లేందుకు ఆయన ఇష్టపడడం లేదు అని ఖర్గే విమర్శించారు. అదే సమయంలో రాహుల్ మణిపూర్‌కి వెళ్లారని, అక్కడి యాత్ర చేపట్టారని ఖర్గే గుర్తు చేశారు. 'మీకు చాలా భద్రత ఉంది. అయినా మణిపూర్‌కి మీరెందుకు వెళ్లడం లేదు? మీరు ఈ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు' అని ఖర్గే ప్రధానిని నిలదీశారు.



## పేర్ని నాని సతీమణ ముందస్తు బెయిల్

### విచారణ 19కి వాయిదా వేసిన కోర్టు

**విజయవాడ,, (క్రైమ్ మిర్రర్):** వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ ఈనెల 19కి వాయిదా పడింది. 185 టన్నుల రేషన్ బియ్యాన్ని మాయం చేశారనే అభియోగాలపై పేర్ని నాని సతీమణి జయసుధపై మచిలీపట్నం తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆమె గత శుక్రవారం జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌ను తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జి బదిలీ చేశారు. కాగా, నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం పోలీసుల నుంచి సీడీ ఫైల్ రాకపోవటంతో విచారణను ఈనె 19కి వాయిదా వేసింది. అయితే గత వారం రోజులుగా పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఆయన కుటుంబ సభ్యుల కోసం బందరు పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నాని సన్నిహితుల కాల్ డేటాను సైతం పోలీసులు పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

## కొడాలి,వల్లభనేనిల ఆచూకీ చెబితే బహుమానం

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న

**విజయవాడ,, (క్రైమ్ మిర్రర్):** కనిపించకుండా పోయిన వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీల ఆచూకీ తెలిపితే రూ.1,116 బహుమతిగా ఇస్తానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటివరకూ రెచ్చిపోయిన వారిద్దరూ సైలెంట్ అయిపోయారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ విధానాలు, పోకడలు నచ్చకే ఆ పార్టీని అనేక మంది నేతలు వీడుతున్నట్లు చెప్పారు. మరికొన్ని రోజుల్లో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని బుద్దా వెంకన్న జోస్యం చెప్పారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి హాజరుకాని 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రతినెలా వారు రూ.1.75 లక్షల జీతం తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత జీతం తీసుకుంటున్నా వారు ప్రజల గురించి ఏ ఒక్కరోజూ మాట్లాడలేదన్నారు. అసెంబ్లీకి హాజరుకాని వైసీపీ ఎమ్మెల్యేలను మేకలుగా పరిగణిస్తామని, వైసీపీలో 11మేకలు ఉన్నాయని, అవి ప్రజాధనాన్ని శుభ్రంగా మేస్తున్నాయని బుద్దా ఎద్దేవా చేశారు. వాటిలో పెద్ద మేక ఎప్పుడు ఏం మాట్లాడుతుందో తెలియదని, గతంలో సీఎంగా పనిచేసిన ఆ వ్యక్తికి ప్రజలు తగిన బుద్ధి చెప్పటంతో బెంగళూరుకు పారిపోయాడని ఆయన విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు రాకుండా ఎన్నుకున్న ప్రజలను అవమానిస్తున్నారని బుద్దా వెంకన్న మండిపడ్డారు.

# చిరంజీవి ఇంటికి కుటుంబంతో పాటు వెళ్లిన 'అల్లు అర్జున్'

మెగాస్టార్ చిరంజీవి ఇంటికి సినీ హీరో అల్లు అర్జున్ తన సతీమణి స్నేహ, పిల్లలతో కలిసి వెళ్లారు. తనతో పాటు అల్లు అరవింద్ కూడా ఉన్నారు. సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్ అయిన వెంటనే చిరు, సురేఖ ఇద్దరూ బన్నీ ఇంటికి వెళ్లిన విషయం తెలిసిందే. ఆ సమయంలో స్నేహకు వారు అధైర్య పడొద్దని చెప్పారు. ఈ కేసులో బెయిల్ ద్వారా అల్లు అర్జున్ జైలు నుంచి విడుదలయ్యాక నేరుగా జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లోని గీతా ఆర్ట్స్ కార్యాలయానికి చేరుకున్నారు. తన న్యాయవాది నిరంజన్‌రెడ్డితో చర్చించాక.. తన నివాసానికి వెళ్లారు. అనంతరం ఆయన్ను పరామర్శించేందుకు టాలీవుడ్ మొత్తం కదిలి ఆయన ఇంటికి వెళ్లింది. అందుకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి కూడా.





# నిజమైన సనాతన ధర్మం అదే: ఉపాసన

'మెగా పవర్ స్టార్ రామ్ చరణ్' సతీమణి ఉపాసన తన జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను తరచూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేస్తూ ఉంటారు. తాజాగా ఉపాసన సనాతన ధర్మాన్ని ఉద్దేశించి ఎక్స్ (ట్విటర్) వేదికగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ ను షేర్ చేసుకున్నారు. గౌరవ, మర్యాదలతో ఇతరులకు వైద్యం అందించడమే నిజమైన సనాతన ధర్మమని తన తాతయ్య తమకు చెప్పినట్లు ఉపాసన తన పోస్ట్ లో చెప్పుకొచ్చారు.కాగా తన పోస్టులో ఉపాసన ఏం చెప్పారంటే.. 'అవసరమైన వారికి సానుభూతి, గౌరవంతో వైద్యాన్ని అందించడమే నిజమైన సనాతన ధర్మం అని మాకు మాకు మా తాతయ్యగారు నేర్పించారు. ఆయన మాటల నుంచి స్ఫూర్తి పొందిన మేము.. అయోధ్య రామ మందిరం వద్ద అపోలో ఉచిత ఎమర్జెన్సీ కేర్ సెంటర్ ప్రారంభించడం జరిగింది. తిరుమల, శ్రీశైలం, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లలో విజయవంతంగా ఈ సెంటర్లు ఏర్పాటు చేశాం. ఇప్పుడు రామ జన్మభూమిలో దీనిని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ విషయంలో మాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు' అంటూ ఉపాసన తన పోస్ట్ లో అని పేర్కొన్నారు.




దర్శకధీరుడు రాజమౌళి %-% మహేష్ బాబు సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ మహేష్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పైగా ఈ ప్రాజెక్ట్ ను హాలీవుడ్ స్థాయిలో నిర్మించబోతున్నారు. ఇదిలా ఉంటే.. ఈ ప్రాజెక్ట్ గురించి రోజుకో రూమర్ చక్కర్లు కొడుతూనే ఉంది. ముఖ్యంగా ఈ సినిమాలో నటించే హీరోయిన్ ఎవరనే విషయం పై ఇప్పటికే చాలా గాసిప్స్ వినిపించాయి. తాజాగా గ్లోబల్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రాను మహేష్ సరసన తీసుకోబోతున్నారని టాక్ నడుస్తోంది. అలాగే మరో కథానాయికగా ఓ అందమైన మలేషియా నటిని కూడా ఎంపిక చేస్తారని టాక్. అన్నట్టు ఈ సినిమాలో 'థోర్' ఫేమ్ క్రిస్ హెమ్స్‌వర్త్‌తో పాటు మరికొందరు హాలీవుడ్ నటీమణులు కూడా నటిస్తారని వార్తలు వచ్చాయి. అయితే, ఈ వార్తల పై ఇప్పటివరకు టీం అఫీషియల్ గా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఏదిఏమైనా పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఈ సినిమా కోసం చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్ రాసిన పుస్తకాల ఆధారంగా ఈ సినిమా స్క్రిప్ట్ ను రాశారు. కాబట్టి, ఈ సినిమా ఓ అడ్వెంచర్ థ్రిల్లర్ గా ఉండబోతుంది.



# మహేష్ సరసన గ్లోబల్ స్టార్ హీరోయిన్ ?

# నువ్వు నాలో స్ఫూర్తిని నింపావు

## రానాకు సమంత బర్త్‌డే విషేస్



రానా దగ్గుబాటి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే సమయంలో సినీ సెలబ్రిటీలు సైతం రానాకు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో స్టార్ నటి సమంత సైతం రానాకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలియజేశారు. 'హ్యాపీ బర్త్ డే రానా. నువ్వు చేసే ప్రతి పనిలోనూ వంద శాతం ఫోకస్ పెడుతుంటావు. ఈ విషయంలో నీ నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడు ఆశీర్వాదులు నీకు ఎప్పుడూ ఉండాలి' అంటూ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, రానా ప్రస్తుతం సరికొత్త టాక్ షోతో ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'నం1 యారి' అంటూ ఓటీటీలో సందడి చేసిన రానా.. ఇప్పుడు 'ది రానా దగ్గుబాటి షో' అనే పేరుతో అభిమానులను అలరిస్తున్నాడు. ఈ షో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో నవంబర్ 23 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.



# ఇది ముమ్మాటికీ రాజకీయమే : పూనమ్ కపూర్

చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం.. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడం.. హైకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయడం.. రాత్రంతా బన్నీ జైల్లోనే ఉండటం అందరికీ తెలిసిందే. శనివారం ఉదయమే బన్నీని జైలు నుంచి విడుదల చేశారు. ఇక సెలెబ్రిటీలు అయితే బన్నీకి అండగా నిలిచారు. టాలీవుడ్ మొత్తం కదిలివచ్చింది. అల్లు అర్జున్ కోసం బాలీవుడ్ స్టార్లు కూడా మాట్లాడి మద్దతు తెలిపారు. ఇక సోషల్ మీడియాలో బన్నీ అరెస్ట్ మీద భిన్న వాదనలు అయితే వినిపించాయి. స్టార్ అయితే ఏంటి? నేషనల్ అవార్డు విన్నర్ అయితే ఏంటి? చట్టం ముందు అందరూ సమానులే.. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అని కొందరు అన్నారు. ఇక రేవంత్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలు అంటూ ప్రతి పక్షాలు మండిపడ్డాయి. ఈ హడావిడిలో పూనమ్ కౌర్ కూడా కొన్ని సెటైర్లు వేసింది. అల్లు అర్జున్ ఫోటోలను షేర్ చేస్తూ.. నా ఫేవరేట్ హీరో అని చెప్పింది. ఇక తాజాగా మరో ట్వీట్ వేసింది. ఇందులో అధికారాన్ని దుర్వినియోగం చేయడమే రాజకీయం.. ఆ అధికారాన్ని ప్రజల అభివృద్ధికి వాడటమే నాయకత్వం అంటూ కౌంటర్ వేసింది. అంటే రేవంత్ రెడ్డి తన పవర్‌ను మిస్ యూజ్ చేస్తున్నాడని, రాజకీయాలు చేస్తున్నాడని పూనమ్ కౌర్ చెప్పకనే చెబుతూ కౌంటర్లు వేసింది. అల్లు అర్జున్ మాత్రం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడుతూ.. చట్టపరిధిలో ఈ కేసు ఉందని, భారత న్యాయ వ్యవస్థ మీద తనకు పూర్తి నమ్మకం ఉందని, ఈ కేసు గురించి తాను బయట మాట్లాడను అని చెప్పేసి వెళ్లిపోయాడు. మరి నెక్స్ట్ బన్నీ ఎలాంటి స్టెప్ తీసుకుంటాడో చూడాలి.

# నా క్యారెక్టర్‌కు కనెక్ట్ అవుతున్నారు

సదన్, ప్రియాంకా ప్రసాద్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ప్రణయ గోదారి'. పీఎల్ విఘ్నేష్ దర్శకత్వంలోపారమళ్ళ లింగయ్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 13న విడుదలైంది. ఈ చిత్రం సక్సెస్‌మీట్‌లో పీఎల్ విఘ్నేష్ మాట్లాడుతూ%-% "మా సినిమా చూసిన ప్రతి ఒక్కరూ బాగుందని చెప్పడం హ్యాపీగా ఉంది" అన్నారు. "ఈ సినిమాలో నాపాత్రకు ఆడియన్స్ కనెక్ట్ అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది" అన్నారు ప్రియాంకా ప్రసాద్. "ఈ సినిమాపాటలకు మంచి స్పందన లభిస్తోంది" అన్నారు సంగీత దర్శకుడు మార్కండేయ.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.